


సీఎం రేవంత్‌ను బద్నాం చేసేందుకు యత్నం.. హరీశ్‌పై ఎంపీ కిరణ్ ఫైర్

Yuvatharam Telugu Daily

RNI APTEL/2023/88231

# యువతరం

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు

The Voice of youth

Postal Regd.No. KNL/3-77(D)/2025-2027

తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను

రెండు తెలుగు రాష్ట్రాలలో నూతనంగా ప్రారంభించిన యువతరం తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.

సంప్రదించవలసిన నెంబర్

9989924749
7013007309

ప్రచురణ : కర్నూలు, అనంతపురం సంపుటి : 03 సంచిక : 261, పేజిలు : 08, వెల రూ. 4 రూ/ ఆదివారం 19- 04 - 2026

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad,

## హార్ముజ్ తెరుచుకోవడంపై జిన్‌పింగ్ చాలా సంతోషంగా ఉన్నారు



- హార్ముజ్ జలసంధి తెరుచుకోవడంపై చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ చాలా సంతోషంగా ఉన్నారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు.

హార్ముజ్ జలసంధి తెరుచుకోవడంపై చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మిగతా 2లో

## అమెరికా దిగ్బంధనం కొనసాగితే హార్ముజ్‌ను మళ్లీ మూసేస్తాం



- హార్ముజ్‌పై నౌకా దిగ్బంధనం కొనసాగిస్తామన్న ట్రంప్
- దిగ్బంధనం ఎత్తేయకుంటే జలసంధిని మళ్లీ మూసేస్తామని ఇరాన్ హెచ్చరిక
- వాణిజ్య నౌకల కోసం మార్గం తెరిచామంటూ ఇరాన్ ప్రకటన
- సోషల్ మీడియా కాదు, క్షేత్రస్థాయే నిర్ణయిస్తుందన్న ఇరాన్ పార్లమెంట్ స్పీకర్

హార్మూజ్ జలసంధిపై అమెరికా, ఇరాన్ మధ్య మాటల యుద్ధం మరోసారి తీవ్రస్థాయికి చేరింది. హార్మూజ్‌పై అమెరికా నౌకా దిగ్బంధనం పూర్తి స్థాయిలో కొనసాగుతుందని మిగతా 2లో

## " యుద్ధాలు చేయడానికి బిలియనల్ కొద్ది డబ్బు ఖర్చు చేసే వారి వల్ల ప్రపంచం నాశనమవుతోంది.



- ట్రంప్‌నకు... పోప్ చురకలు
- పోప్ లియో మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు.
- యుద్ధాలు చేయడానికి బిలియన్ల ఖర్చు చేసి కొద్ది మంది నియంతల వల్ల ప్రపంచ తీవ్ర వినాశనానికి గురవుతుందన్నారు.

పోప్ లియో మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. యుద్ధాలు చేయడానికి బిలియన్ల ఖర్చు చేసి కొద్ది మంది నియంతల వల్ల ప్రపంచ తీవ్ర వినాశనానికి గురవుతుందన్నారు. మిగతా 2లో

## మీ స్థాయికి దిగజారలేను: ప్రకాశ్ రాజ్‌కు నాగబాబు కౌంటర్



- పవన్ కల్యాణ్‌పై ప్రకాశ్ రాజ్ చేసిన వ్యాఖ్యలకు గట్టిగా బదులిచ్చిన నాగబాబు
- తల్లి అంత్యక్రియల్లో ఆమె నమ్మకాన్ని గౌరవించారని గుర్తు చేసిన వైనం
- నాస్తికత్వం అంటే హేతుబద్ధమైన ఆలోచన కానీ, విశ్వాసాలను గేలిచేయడం కాదని స్పష్టీకరణ
- హిందూమతం నాస్తికత్వాన్ని కూడా గౌరవిస్తుందని నాగబాబు వ్యాఖ్య
- మీతో వాదనకు దిగడం అంటే స్థాయిని తగ్గించుకోవడమేనని ఘాటుగా స్పందించిన నాగబాబు

ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్‌పై జనసేన ఎమ్మెల్సీ, మెగా బ్రదర్ నాగబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జనసేన అధినేత మిగతా 2లో

## చెత్త కుప్పగా మార్చేశారు..

# శుభ్రం చేస్తున్నాం

- రిజర్వేషన్ బిల్లు అడ్డుకుని జాతికి ద్రోహం చేశారు
- "జూన్ నాటికి వందశాతం చెత్తను సేకరించి వ్యర్థాలను సంపదగా మారుస్తాం.
- మహిళల్ని ఓటు అడిగే పార్టీలు వారి సాధికారతను ఎలా అడ్డుకుంటాయి
- గత పాలకులు రాష్ట్రాన్ని చెత్త కుప్పగా మార్చేశారని, 15 నెలలుగా ఈ చెత్తను శుభ్రం చేసేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నామని సీఎం చంద్రబాబు అన్నారు.
- నిడదవోలు సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగించారు.
- మన ఇల్లు, మన పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని మనం అంతా శ్రద్ధ వహించాలని ఆయన పిలుపునిచ్చారు.
- ప్రతీ నెలా మూడో శనివారం ఒక థీమ్‌తో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు.
- ఈ వారం జల హారతి- జలధార థీమ్‌తో కార్యక్రమాన్ని చేస్తున్నామని తెలిపారు
- వంద రోజుల కార్యాచరణ ద్వారా భూగర్భజలాలు పెంచటంతో పాటు స్వచ్ఛమైన వాతావరణం సాధిద్దామని పిలుపునిచ్చారు.
- గత పాలకులు ఎక్కడపడితే అక్కడే చెత్త వదిలేసి భూగర్భ జలాలలను కూడా కలుషితం చేసిందన్నారు.

**మహిళలకు తీరని అన్యాయం.. ఇది జాతి విద్రోహం**

**మన ఇల్లు, మన పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి**

**మహిళా బిల్లును అడ్డుకోవటం ప్రజాస్వామ్య చరిత్రలో బ్లాక్ డే**

గత పాలకులు రాష్ట్రాన్ని చెత్త కుప్పగా మార్చేశారని, 15 నెలలుగా ఈ చెత్తను శుభ్రం చేసేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నామని సీఎం చంద్రబాబు అన్నారు. నిడదవోలు సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. మన ఇల్లు, మన పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని మనం అంతా శ్రద్ధ వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతీ నెలా మూడో శనివారం ఒక థీమ్‌తో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఈ వారం జల హారతి- జలధార థీమ్‌తో కార్యక్రమాన్ని చేస్తున్నామని తెలిపారు. మిగతా 2లో



## 'రేవంత్‌తో టీడీపీ ఎంపీల భేటీ ఆంతర్యం ఏమిటి?'



- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బంధాలు, అనుబంధాలు అందరికీ తెలిసినవే అంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి విమర్శించారు.
- చంద్రబాబు పగలు బీజేపీతో.. సాయంత్రం కాంగ్రెస్‌తో దోస్తీ చేస్తూ ఉంటారని ఎద్దేవా చేశారు.
- ఇలాంటి ద్వంద్వ వైఖరి వలన రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుందని లేళ్ల అప్పిరెడ్డి మండిపడ్డారు.

తాడేపల్లి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బంధాలు, అనుబంధాలు అందరికీ తెలిసినవే అంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి విమర్శించారు. చంద్రబాబు పగలు బీజేపీతో.. మిగతా 2లో

## వైఎస్ఆర్ ఆశయాలకు

# జగన్ తూట్లు పొడిచారు

**దత్తపుత్రుడు జగన్ గారి తెర తొలగింది: షర్మిల**

- NDA పక్షాన నిలబడినందుకు జగన్ సిగ్గుపడాలి: వైఎస్ షర్మిల
- లోక్ సభలో వీగిపోయిన రాజ్యాంగ సవరణ బిల్లు
- ఆ బిల్లును అడ్డుకుని ఏం సాధించారంటూ కాంగ్రెస్ సహా విపక్షాలను ప్రశ్నించిన జగన్
- జగన్ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల



వైసీపీ అధ్యక్షుడు జగన్ పై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీజేపీతో జగన్ అక్రమ పొత్తు బట్టబయలైందని, విపక్షం ముసుగులో మిగతా 2లో

## సింహం బయటకు వస్తుంటే గుంటనక్కల గుండెల్లో దడ పుడుతోంది



- ఎన్ని కుట్రలు చేసిన సభ విజయవంతం చేస్తాం.. కేటీఆర్
- కేసీఆర్ సభకు వస్తున్నారని తెలిసి ప్రభుత్వం కుట్రలకు తెరలేపుతోందని విమర్శ
- కేసీఆర్ జగిత్యాల వస్తున్నారనగానే రేవంత్ రెడ్డి మేడిగడ్డ పర్యటనకు వెళుతున్నారని ఆగ్రహం
- కేసీఆర్ సభ అనేసరికి రోడ్డును తవ్వుతున్నారని విమర్శ
- జగిత్యాల నుంచి బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

సింహం బయటకు వస్తుందంటే గుంటనక్కల గుండెల్లో మిగతా 2లో

## దక్షిణాదిపై విపక్షాల దెబ్బ..

# జనాభా లెక్కలతో రాష్ట్రాలకు అన్యాయం!


**రూ.16 కోట్ల ఇంజెక్షన్ తో పునర్జన్మ...**

- ఆర్టికల్ 81.. పెరగనున్న ఇబ్బందులు
- అభివృద్ధి చేస్తే నష్టపోవాలా?
- చిన్నారి పునర్విక ప్రాణాలు కాపాడిన మంత్రి నారా లోకేష్
- అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పునర్విక
- రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ ఒక్కటే మార్గం
- ప్రజల సాయంతో రూ.10 కోట్లు, మిగిలిన మొత్తానికి లోకేష్ హామీ



దేశంలో నియోజకవర్గాల పునర్విభజన, రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రతిపక్షాలు అడ్డుకోవడంపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా మండిపడ్డారువిపక్షాల తీరు వల్ల దక్షిణాది రాష్ట్రాలతో పాటు ఈశాన్య, మిగతా 2లో

## మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం అవసరం



- లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ అమలుకు సంబంధించిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు విచారం వ్యక్తం చేశారు.
- ఈ పరిణామం దురదృష్టకరమని, మహిళలకు చట్టసభల్లో సముచిత స్థానం కల్పించే ప్రయత్నానికి ఇదో ఎదురుదెబ్బ అని ఆయన అభిప్రాయపడ్డారు.

లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ అమలుకు సంబంధించిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై మిగతా 2లో

## టీడీపీ ప్రభుత్వం జర్నలిస్టులపై

# కక్ష సాధిస్తోంది

- జర్నలిస్టులు పూడి శ్రీహరి, కేవీఆర్‌పై కేసులను ప్రస్తావించిన జగన్
- ఇది రెడ్‌బుక్ పాలనకు నిదర్శనమంటూ చంద్రబాబుపై ధ్వజం
- చంద్రబాబు రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నారు
- సీఎం చంద్రబాబు తమ ఉద్దేశంలో పరిపాలన అంటే ప్రశ్నించే గొంతుకలకు సంకెళ్లు వేయడమా? అని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నించారు.
- జర్నలిస్టు, వైసీపీ నేత పూడి శ్రీహరి శ్రీవారి అరెస్ట్ నేపథ్యంలో ఆయన మండిపడ్డారు.
- ప్రభుత్వ అవినీతి అక్రమాలను జర్నలిస్టులు ప్రశ్నిస్తే అదేమైనా దేశ ద్రోహమా? అని జగన్ నిలదీశారు.
- తెలుగు రాష్ట్రాల్లో ఉన్న జర్నలిస్టులపై మీకెందుకు అంత కక్ష అని ప్రశ్నించారు.
- వాళ్లు ఏమైనా తమరు చేయనిది చెప్పారా? అని నిలదీశారు.

**జర్నలిస్టులపై మీకెందుకు అంత కక్ష?**

**జర్నలిస్టులు ఉగ్రవాదులా?**

**ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు పెడుతున్నారు**



'వాస్తవాలు మాట్లాడితే అంత ఉలుకెందుకు?. బీసీ వర్గానికి చెందిన సీనియర్ జర్నలిస్టుపూడి శ్రీహరి చేసిన తప్పేంటి?. అతనిపై అక్రమ కేసు పెట్టడం ఏంటి?. అతని ఇంట్లో సోదాలు చేయడం ఏంటి?. అతనేమైనా ఉగ్రవాదా?, టెర్రరిస్టా?. మరి మీరు పెడుతున్న పోస్టులకు రోజూ ఎంత మందిని అరెస్ట్ చేయాలి?. తెలంగాణ సీనియర్ జర్నలిస్టు కేవీఆర్‌పై కూడా తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు గురిచేయడం జంగిల్ రాజ్ కాదా?. ఇంట్లో తాను లేని సమయంలో తన కుటుంబ సభ్యులను మిగతా 2లో

## 2029 నుంచే మహిళా రిజర్వేషన్ అమలు కావాలని ఆశిద్దాం



- తెలుగు రాష్ట్రాల నేతలకు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అల్పాహార విందు ఇచ్చారు.
- ఆంధ్ర నుంచి కేంద్ర మంత్రిగా తెలుగు రాష్ట్రాల నేతలకు ఆతిథ్యం ఇచ్చానని.. ఈ అల్పాహార విందులో ఎటువంటి రాజకీయ కోణం లేదని స్పష్టం చేశారు.
- డిసెంబర్ 9 నాటికి హైదరాబాద్ క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండాలని ఈవీ బస్సులు ఇవ్వాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారని తెలిపారు. మిగతా 2లో

## హోర్ముజ్ తెరుచుకోవడంపై జిన్‌పింగ్ చాలా సంతోషంగా ఉన్నారు

చాలా సంతోషంగా ఉన్నారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. హోర్ముజ్ జలసంధి తెరుచుకున్నట్లుగా అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ హోర్ముజ్ జలసంధి తెరుచుకోవడం లేదా త్వరలో పూర్తిగా అందుబాటులోకి రావడం పట్ల ఎంతో సంతోషంగా ఉన్నారని ట్రంప్ తెలిపారు. చైనాలో జరగబోయే తమ సమావేశం ప్రత్యేకంగా.. చారిత్రాత్మకంగా ఉండే అవకాశముందని పేర్కొన్నారు. అధ్యక్షుడు జిన్‌పింగ్‌ను కలుసుకునేందుకు తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని.. ఈ సమావేశంతో చాలా విషయాలు సాధ్యమవుతాయని ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు. అధ్యక్షుడు ట్రంప్ మే నెలలో చైనాలో పర్యటించనున్నారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక దక్షిణాసియాకు రావడం ఇదే తొలిసారి. చైనాతో పాటు పాకిస్థాన్‌లో కూడా పర్యటించవచ్చని వార్తలు వస్తున్నాయి. ఇటీవల ట్రంప్ మాట్లాడుతూ.. ఇరాన్‌తో శాంతి ఒప్పందం కుదిరితే సంతకాలు చేసేందుకు పాకిస్థాన్‌లో కూడా పర్యటిస్తానని ట్రంప్ పేర్కొన్నారు. ఫిబ్రవరి 28న ఇరాన్‌తో అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హతమయ్యారు.

## అమెరికా దిగ్బంధనం కొనసాగితే హర్మూజ్‌ను మళ్లీ మూసేస్తాం

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన కొద్దిసేపటికే, ఇరాన్ నుంచి తీవ్రమైన హెచ్చరిక వెలువడింది. దిగ్బంధనం కొనసాగితే హర్మూజ్ జలసంధిని మళ్లీ మూసివేయాల్సి వస్తుందని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బఘేర్ ఘలీబాఫ్ స్పష్టం చేశారు. 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించిన ఘలీబాఫ్.. "నిర్ణీత మార్గంలో, ఇరాన్ అనుమతితో మాత్రమే హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణాలు సాగుతాయి. దిగ్బంధనం కొనసాగితే, ఈ జలసంధి తెరిచి ఉండదు" అని హెచ్చరించారు. అబద్ధాలతో వారు యుద్ధం గెలవలేదని, చర్చల్లోనూ వారికి ఏమీ దక్కదని ఆయన అన్నారు. జలసంధి తెరిచి ఉంటుందా? లేక మూసి ఉంటుందా? అనే విషయాన్ని క్షేత్రస్థాయి పరిస్థితులు నిర్ణయిస్తాయని, సోషల్ మీడియా కాదని ఘలీబాఫ్ వ్యాఖ్యానించారు. గంట వ్యవధిలోనే ట్రంప్ ఏడు అబద్ధపు ప్రచారాలు చేశారని ఆయన ఆరోపించారు. అంతకుముందు లెబనాన్‌లో కాల్పుల విరమణ కొనసాగుతున్నంత కాలం వాణిజ్య నౌకల రాకపోకలకు హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరిచినట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ ప్రకటించారు. దీనిపై స్పందించిన ట్రంప్.. ఇరాన్‌తో తమ 'లావాదేవీ' పూర్తయ్యే వరకు నౌకా దిగ్బంధనం కొనసాగుతుందని, అయితే ఈ ప్రక్రియ చాలా త్వరగా ముగుస్తుందని తెలిపారు.

## " యుద్ధాలు చేయడానికి బిలియనల్ కొద్ది డబ్బు ఖర్చు చేసే వారి వల్ల ప్రపంచం నాశనమవుతోంది.

పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో పరోక్షంగా ట్రంప్‌ను ఉద్దేశిస్తూ మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు తిక్కరేస్తే అంతే సంగతులు. ఏవరికైనా వార్నింగ్ ఇస్తారు. ఈ దేశంపైనైనా దాడికి తెగబడతారు. ఇటీవల ఆ జాబితాలో పోప్ లియో-14 చేరారు. ఆయన బలహీన పోప్ అని అతనికి ఆ పదవి తన వల్లే వచ్చిందన్నారు. ఆయన విదేశాంగ విధానం చాలా దారుణమని మితిమీరిన ఉదారవాదం కనబరుస్తున్నారని తెలిపారు. అమెరికా అధ్యక్షున్నే విమర్శించే పోప్ తమ దేశానికి వద్దని విరుచుకపడ్డారు. అయితే ఈ వ్యాఖ్యలకు పోప్ సైతం ఎక్కడా తగ్గకుండా సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం దక్షిణాఫ్రికా పర్యటనలో ఉన్న పోప్ మీడియాలో ఇలా మాట్లాడారు " యుద్ధాలు చేయడానికి బిలియనల్ కొద్ది డబ్బు ఖర్చు చేసే వారి వల్ల ప్రపంచం నాశనమవుతోంది. అంతేకాకుండా తమ స్వార్థపు లక్ష్యాలను సాధించడానికి వీరు భగవంతుని పేరు వాడుకోవడం చాలా బాధకరమన్నారు. విధ్వంసం కోసం బిలియన్లు ఖర్చు చేసే వారు విద్య, పునరావాసంపై దృష్టిసారించరు. దేనినైనా నాశనం చేయడానికి ఒక్క క్షణం చాలు. కానీ సరిచేయడానికి ఒక జీవితకాలం కావాలి" అన్నారు. అయితే పోప్ పర్యటనకు అక్కడ విశేష స్పందన లభించింది. బబెండా నగరంలో భారీ సంఖ్యలో ప్రజలు హాజరయి ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలోని ఇస్లామిక్, క్రైస్తవ మత నాయకులతో పోప్ లియో ఒక శాంతి సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

## మీ స్థాయికి దిగజారలేను: ప్రకాశ్ రాజ్‌కు నాగబాబు కౌంటర్

పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి ప్రకాశ్ రాజ్ చేసిన వ్యాఖ్యలకు నాగబాబు ఘాటుగా బదులిచ్చారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా సుదీర్ఘమైన, సూటి వ్యాఖ్యలు చేశారు. "మిమ్మల్ని మీరు క్రిస్టియన్ నాస్తికులు అని చెప్పుకుంటారు. మీ తల్లి అంత్యక్రియల సమయంలో ఆమె నమ్మకాన్ని గౌరవించారు. ఒక కొడుకుగా మీ బాధ్యతను మేం గౌరవిస్తున్నాం. అదే స్ఫూర్తితో కోట్లాది మంది నమ్మకాలను కూడా మీరు గౌరవించాలి" అని నాగబాబు హితవు పలికారు. నాస్తికత్వం అంటే దేవుళ్లను, విశ్వాసాలను గేలిచేయడం కాదని, అదొక హేతుబద్ధమైన ఆలోచనా విధానమని స్పష్టం చేశారు. "నాస్తిక తత్వాన్ని సైతం స్వీకరించే ఏకైక మతం హిందూమతం. అలాంటి గొప్ప సంప్రదాయాన్ని తోసిపుచ్చడం హేతుబద్ధం కాదు, అది అగౌరవపరచడమే అవుతుంది. ఇవే మాటలు మీరు వేరే దేశాల్లో అని ఉంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వచ్చేది" అని నాగబాబు అన్నారు. "ఇది మీపై నా సూటి వ్యాఖ్య. భవిష్యత్తులో మీలాంటి గౌరవం మరిచి ప్రవర్తించే వారితో నేను వాదనలకు దిగను" అని తేల్చి చెప్పారు. లోక్ సభలో మహిళా రిజర్వేషన్ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయిన నేపథ్యంలో, ప్రధాని మోదీ మెప్పు పొందేందుకు ప్రజలకు అబద్ధాలు చెప్పడం మానుకోవాలని పవన్ కల్యాణ్ ను ఉద్దేశించి ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యల నేపథ్యంలోనే నాగబాబు ఈ మేరకు స్పందించారు.

## 'రేవంత్‌తో టీడీపీ ఎంపీల భేటీ ఆంతర్యం ఏమిటి?'

సాయంత్రం కాంగ్రెస్‌తో దోస్తీ చేస్తూ ఉంటారని ఎద్దేవా చేశారు. ఇలాంటి ద్వంద్వ వైఖరి వలన రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుందని లేళ్ల అప్పిరెడ్డి మండిపడ్డారు. ఈ రోజు(శనివారం, ఏప్రిల్ 18వ తేదీ) తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి మాట్లాడిన లేళ్ల అప్పిరెడ్డి.. చంద్రబాబు తన రాజకీయాలతో తీవ్ర అప్రతిష్టను తెచ్చారని విమర్శించారు. టీడీపీ ఎంపీలు రేవంత్‌రెడ్డిని కలవడానికి కారణం ఏంటని ఆయన ప్రశ్నించారు. మహిళా బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్‌తో టీడీపీ ఎంపీలు కలవడానికి కారణం ఏంటని నిలదీశారు. చంద్రబాబుకు, రేవంత్‌కు ఉన్న లోపాయికారీ ఒప్పందం ఏంటో ప్రజలకు చెప్పాలన్నారు. 'టీడీపీ మహిళా నేతలు కాంగ్రెస్ నేతలను ఎందుకు కలిశారు?, రేవంత్ రెడ్డితో కలిసి టీడీపీ ఎంపీలు ఎందుకు ఫోటోలు తీసుకున్నారు. బీజేపీ ఎంపీ వర్మ రేవంత్ కి బ్రేక్ ఫాస్ట్ ఇవ్వటం ఏంటి? టీడీపీ నేతలు కూడా వెళ్లటం ఏంటి?, అసలు ఏం రాజకీయాలు చేస్తున్నారు? మహిళా బిల్లుపై బాబు కుట్ర ఆధారాలతో బయటపెట్టిన మీాజ లేళ్ల అప్పిరెడ్డిమీ లోపాయికారి ఒప్పందాలు ఏంటో బయట పెట్టాలి. రాష్ట్ర ప్రయోజనాలకు ఎందుకు విఘాతం కలిగిస్తున్నారు?, చంద్రబాబు బీజేపీతో పొత్తులో ఉంటూ కాంగ్రెస్‌తో బంధాన్ని కొనసాగిస్తున్నారు. యువత, విద్యార్థులకు ఏం మెసేజ్ ఇస్తున్నారు?, అసలు వెన్నుపోటు రాజకీయాలు చేసేదే చంద్రబాబు' అంటూ ధ్వజమెత్తారు. పార్లమెంట్‌లో మహిళా బిల్లు వీగిపోవడాన్ని తమ పార్టీ తీవ్రంగా పరిగణిస్తోందని, దీనికి కారకులను మహిళా లోకం కచ్చితంగా శిక్షిస్తుందన్నారు.

## మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం అవసరం

ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు విచారం వ్యక్తం చేశారు. ఈ పరిణామం దురదృష్టకరమని, మహిళలకు చట్టసభల్లో సముచిత స్థానం కల్పించే ప్రయత్నానికి ఇదో ఎదురుదెబ్బ అని ఆయన అభిప్రాయపడ్డారు. 'లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవడం దురదృష్టకరం. ప్రతిపక్షాలు ఈ బిల్లును వ్యతిరేకించడం దారుణం. రాజకీయాల్లో మహిళలను ప్రోత్సహించాలని ఎన్టీఆర్ నాంది పలికారు. పురుషుల కంటే మహిళలే రాజకీయాల్లో గొప్పగా రాణిస్తారు. ప్రతి విషయాన్ని రాజకీయం చేయకూడదు. మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం ఎంతో అవసరం. రాబోయే రోజుల్లోనైనా మహిళా బిల్లు గెలుస్తుందని ఆశిస్తున్నాను' అని సభాపతి అన్నారు. రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా మరోసారి ఎన్నికైన హరివంశ్ నారాయణ్ సింగ్‌కు స్పీకర్ అయ్యన్న అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ఆయనకు అభినందనలు తెలుపుతూ స్పీకర్ ఓ అధికారిక లేఖ రాశారు. హరివంశ్ నియామకం పార్లమెంటరీ ప్రజాస్వామ్య విలువల పట్ల ఆయనకున్న అచంచలమైన నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు. ఆయన తన అనుభవంతో రాజ్యసభ హుందాతనాన్ని మరింత పెంచుతారని స్పీకర్ అభిప్రాయపడ్డారు.

## 2029 నుంచే మహిళా రిజర్వేషన్ అమలు కావాలని ఆశిద్దాం

తెలుగు రాష్ట్రాల నేతలకు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అల్పాహార విందు ఇచ్చారు. ఆంధ్ర నుంచి కేంద్ర మంత్రిగా తెలుగు రాష్ట్రాల నేతలకు ఆతిథ్యం ఇచ్చానని.. ఈ అల్పాహార విందులో ఎటువంటి రాజకీయ కోణం లేదని స్పష్టం చేశారు. డిసెంబర్ 9 నాటికి హైదరాబాద్ క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండాలని ఈవీ బస్సులు ఇవ్వాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారని తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపులు చేశామని.. త్వరలో అందజేస్తామని చెప్పారు. మహిళా రిజర్వేషన్ 2029 నుంచి అమలు చేసేందుకు ఒక ప్రయత్నం చేశామని.. కానీ విపక్షాలు వ్యతిరేకించాయన్నారు. 2029 నుంచే మహిళా రిజర్వేషన్ అమలు కావాలని ఆశిద్దామని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వెల్లడించారు.

## సీఎం రేవంత్‌ను బద్నాం చేసేందుకు యత్నం.. హరీశ్‌పై ఎంపీ కిరణ్ ఫైర్

మాజీ మంత్రి హరీశ్ రావుకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. హరీశ్ రావు రోజు ఏదో ఒకటి మాట్లాడి కాంగ్రెస్ పార్టీని, సీఎం రేవంత్ రెడ్డిని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. డీలిమిటేషన్ బిల్లును పెట్టి మహిళా బిల్లుగా బీజేపీ ప్రాజెక్ట్ చేసుకుంటోందని అన్నారు. బిల్లును అడ్డుకోవడంలో ప్రతిపక్షాలు ఏకతాటిపైకి వచ్చాయన్నారు. బీజేపీ కుట్రలను ఎండగట్టామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి దక్షిణ భారతదేశ ప్రజలను ఏకం చేయడాన్ని హరీశ్ రావు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. 'మీ నాయకుడు ఫామ్ హౌస్‌లో ఉన్నారు. మీకు లోక్‌సభలో ఒక్క ఎంపీ లేరు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌కు పిలిస్తే సీఎం రేవంత్ రెడ్డి వెళ్లారు. దాన్ని హరీశ్ రావు తప్పుపడుతున్నారు.

# మహిళలకు తీరని అన్యాయం.. ఇది జాతి విద్రోహం

వంద రోజుల కార్యాచరణ ద్వారా భూగర్భజలాలు పెంచటంతో పాటు స్వచ్ఛమైన వాతావరణం సాధిద్దామని పిలుపునిచ్చారు. గత పాలకులు ఎక్కడపడితే అక్కడే చెత్త వదిలేసి భూగర్భ జలాలను కూడా కలుషితం చేసిందన్నారు. 150 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను గత పాలకులు వదిలేసి వెళ్లారని, ఇప్పటికే 114 లక్షల మెట్రిక్ టన్నులు తొలగించామని తెలిపారు. "జూన్ నాటికి వందశాతం చెత్తను సేకరించి వ్యర్థాలను సంపదగా మారుస్తాం. రూ.603 కోట్లతో ఆధునిక ప్రాసెసింగ్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసి సంపదగా దానిని మారుస్తాం. ఇంటింటి నుంచి చెత్త సేకరించి దానిని సర్క్యులర్ ఎకానమీగా మార్చేందుకు స్వచ్ఛ రథాలను ఏర్పాటు చేశాం. ప్రతీ ఇంటికీ మరుగుదొడ్లను ఏర్పాటు చేయటం ద్వారా ఓడిఎఫ్ ప్లస్ సాధించేలా కృషి చేస్తున్నాం. చెత్తను ఓ సమస్యగా మార్చకుండా ఈ స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఈ ఏడాది డిసెంబరు నాటికి 7.14 లక్షల కిచెన్ గార్డెన్లు, 1 లక్ష సోక్ పిట్ లను కూడా ఏర్పాటు చేస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో మ్యాజిక్ డ్రెయిన్లు కూడా నిర్మించాలని నిర్ణయించాం. చెత్తను విద్యుత్ గా మార్చడానికి వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లను కూడా మరో 6 ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనం 31.33 శాతం మాత్రమే ఉంది. 2030 నాటికి 37 శాతానికి , 2047 నాటికి 50 శాతానికి చేరుకోవాలి. ప్రతీ చోటా పచ్చదనం పెంచేలా ప్రజలు సహకారం అందించాలని కోరుతున్నా. వ్యర్థాలను రీసైకిలింగ్‌కు పంపించి సర్క్యులర్ ఎకానమీగా మారుస్తాం." అని చంద్రబాబు హామీ ఇచ్చారు. "రాష్ట్రంలో సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను సూపర్ హిట్ చేసి చూపించాం. తల్లికి వందనం, స్త్రీశక్తి, దీపం 2.0, పెన్షన్ ద్వారా పెద్ద ఎత్తున సంక్షేమం అందిస్తున్నాం. పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పిస్తున్నాం. తూర్పు- పశ్చిమ గోదావరి జిల్లాలో పరిశ్రమలు తక్కువగానే ఉన్నాయి. ఆక్వా కల్చర్‌తో ఈ ప్రాంతం అభివృద్ధి చెందింది. కాలుష్య కారకాలు లేకుండా చర్యలు చేపడతాం. ప్రతీ ఇంటికీ త్వరలోనే సురక్షితమైన తాగునీటిని కూడా అందిస్తాం. 20 లక్షల కోట్ల పెట్టుబడులతో 23 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తాం. ముఖ్యమంత్రిగా మరోసారి గోదావరి పుష్కరాలను నిర్వహించే అదృష్టం నాకు దక్కింది. పోలవరం ప్రాజెక్టు మన తెలుగు జాతికి వరం. గత పాలకులు డయాఫ్రాం వాల్ ను గోదాట్లో కలిపేశారు. కేంద్ర సహకారంతో ఇటీవలే డయాఫ్రాం వాల్ నిర్మాణం పూర్తి అయ్యింది. పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేస్తాం. అమరావతి మనకు శాశ్వత రాజధాని అని చట్టం కూడా పార్లమెంటు చేసింది. ప్రభుత్వంపై విశ్వాసంతోనే పూలింగ్ కోసం రైతులు భూములు ఇచ్చారు. రాష్ట్రంలో గొడ్డలి పార్టీకి పేదవాళ్లకు కడుపు నిండా తిండిపెట్టటం కూడా ఇష్టం ఉండదు. అందుకే అన్న క్యాంటీన్లను మూసేశారు. స్వచ్ఛందంగా వచ్చిన వారినీ అడ్డుకున్నారు. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా 269 అన్నా క్యాంటీన్లు పని చేస్తున్నాయి. గొడ్డలి పార్టీకి తెలిసింది విధ్వంసం, నరకటం, చంపడమే. పోస్టర్లకు కూడా జంతు బలి ఇచ్చే పార్టీ అది. గొడ్డలి పార్టీలు, మహిళల అభ్యున్నతికి అడ్డుపడే పార్టీలు మనకెందుకు?." అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లును విపక్షాలు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ.. తూర్పుగోదావరి జిల్లా ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు నిర్వహించిన ర్యాలీలో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. హెలిప్యాడ్ నుంచి స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర సభా వేదిక వరకూ ఈ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మహిళలు తమ హక్కుల్ని పోరాడి సాధించుకునే సమయంలో.. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం క్షమించరాని నేరమన్నారు. తమకు రిజర్వేషన్లు వస్తాయని, చట్టసభల్లో చోటుదక్కుతుందని ఎంతో ఆశతో ఎదురుచూసిన మహిళలకు విపక్షాలు నిరాశను మిగిల్చాయన్నారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు మహిళా బిల్లును అడ్డుకుని ద్రోహం చేయడం జాతి విద్రోహంగా పేర్కొన్నారు. చిన్న రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని విపక్షాలు ఆరోపించాయి కానీ.. మహిళలకే అన్యాయం చేశాయని మండిపడ్డారు. ఈ బిల్లు వల్ల దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరగదని కేంద్రం స్పష్టతనిచ్చిందని గుర్తుచేశారు. మహిళల రిజర్వేషన్ల కోసం మూడు దశాబ్దాలుగా పోరాడుతుంటే.. ఆ పోరాటం ఫలించే వేళ అడ్డుకోవడం క్షమించరాని నేరమన్నారు. మహిళలను గౌరవించి, అన్నిరంగాల్లో ఆదరించడం మన సంస్కృతి అని, అలాంటి సంస్కృతి, సంప్రదాయాలకు భిన్నంగా నిన్న విపక్షాలు ద్రోహం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న నిరసనలు ప్రారంభం మాత్రమేనని, మహిళా లోకమంతా ఏకమైందని, ముందు ముందు చాలా చూస్తారన్నారు. మహిళలు ఆత్మగౌరవంతో ముందుకెళ్లాలని కోరారు. బీజేపీ బలం పెరిగితే టీడీపీని పక్కన పెడతారని అన్నారు.

ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి అక్కడ ఇవాళ మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లోక్?సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికేనని వాటిని అమలు చేయాల్సింది రాష్ట్ర ప్రభుత్వాలేనన్నారు. 2/3 మెజారిటి వచ్చినంత మాత్రాన అన్నీ చట్టాలు చేయలేం 2/3 మెజారిటీ ఉందని ప్రధానిగా ఉన్న వ్యక్తి తానే రాజునని చట్టం చేసుకుంటే కుదురుతుందా అని ప్రశ్నించారు. ఏపీలో ప్రతిపక్షానికి కేవలం 11 సీట్లే ఉన్నాయి. తానే రాజునని చంద్రబాబు చట్టం తెస్తే ఒప్పుకుంటారా? డిక్టేటర్ షిప్ ని ఎవరూ అంగీకరించరన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు పార్లమెంటులో వీగిపోవడంతో దేశానికి పెనుప్రమాదం తప్పిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన..శనివారం ఉదయం కాంగ్రెస్ పెద్దలను కలిసి బిల్లు వీగిపోవడంపై ధన్యవాదాలు తెలిపారు. మధ్యాహ్నం ఢిల్లీలోనే మీడియాతో మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లుపై కీలక ప్రకటన చేశారు. బిల్లు వీగిపోవడం రాజకీయ ఓటమి కానేకాదని, బీజేపీ విధానాలకు జరిగిన ఓటమి అని అభివర్ణించారు. ఎన్డీఏ మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేసిందని ఆరోపించారు. దక్షిణ భారతదేశానికి జరిగే అన్యాయాన్ని అడ్డుకున్నామని, మహిళా రిజర్వేషన్లను చిన్న సవరణలతో అమలు చేయవచ్చని సీఎం రేవంత్ తెలిపారు. రిజర్వేషన్లను తొలగించేందుకు కుట్ర జరిగిందని ఆరోపించారు. బీజేపీకి 400 సీట్లు వస్తే కచ్చితంగా రాజ్యాంగాన్ని మార్చివేసి ఉండేదన్నారు. మహిళా రిజర్వేషన్లపై తమకు చిత్తశుద్ధి ఉందని, తాము అందుకు వ్యతిరేకం కాదని సీఎం స్పష్టం చేశారు. రాజకీయ అధికారం బీజేపీ దగ్గరున్నా.. ఆర్థిక వనరులు మాత్రం రాష్ట్రాల నుంచే అందుతున్నాయని గుర్తుచేశారు. ఉత్తరప్రదేశ్ ఎన్నికల లోపు 2023 నాటి మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే.. అందుకు మద్దతిచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకమన్నది అబద్ధమని, సోమవారం ప్రత్యేక పార్లమెంట్ సమావేశం ఏర్పాటు చేసి, మహిళా రిజర్వేషన్ బిల్లును మాత్రమే ప్రవేశపెడితే ఇండికూటమి ఏకగ్రీవంగా మద్దతిచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. అందుకోసం దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించి తీసుకొచ్చే బాధ్యత తానే తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# టీడీపీ ప్రభుత్వం జర్నలిస్టులపై కక్ష సాధిస్తోంది

భయభ్రాంతులకు గురిచేస్తూ ఇంట్లో తిష్టవేయడం ఏంటి? ఇది రెడ్‌బుక్ పాలనకు నిదర్శనం కాదా? పొలిటికల్ గవర్నెన్స్ ముసుగులో ఇన్ని అరాచకాలకు పాల్పడతారా?." అని జగన్ ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు తమ ఉద్దేశంలో పరిపాలన అంటే ప్రశ్నించే గొంతుకలకు సంకెళ్లు వేయడమా? అని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నించారు. జర్నలిస్టు, వైసీపీ నేత పూడి శ్రీహరి శ్రీవారి అరెస్ట్ నేపథ్యంలో ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ అవినీతి అక్రమాలను జర్నలిస్టులు ప్రశ్నిస్తే అదేమైనా దేశ ద్రోహమా? అని జగన్ నిలదీశారు. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న జర్నలిస్టులపై మీకెందుకు అంత కక్ష? అని ప్రశ్నించారు. వాళ్లు ఏమైనా తమరు చేయనిది చెప్పారా? అని నిలదీశారు. "వాస్తవాలు మాట్లాడితే అంత ఉలుకెందుకు?. బీసీ వర్గానికి చెందిన సీనియర్ జర్నలిస్టుపూడి శ్రీహరి చేసిన తప్పేంటి?. అతనిపై అక్రమ కేసు పెట్టడం ఏంటి?. అతని ఇంట్లో సోదాలు చేయడం ఏంటి?. అతనేమైనా ఉగ్రవాదా?, టెర్రరిస్టా?. మరి మీరు పెడుతున్న పోస్టులకు రోజూ ఎంత మందిని అరెస్ట్ చేయాలి?. తెలంగాణ సీనియర్ జర్నలిస్టు కేవీఆర్‌పై కూడా తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు గురిచేయడం జంగిల్ రాజ్ కాదా?. ఇంట్లో తాను లేని సమయంలో తన కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేస్తూ ఇంట్లో తిష్టవేయడం ఏంటి? ఇది రెడ్‌బుక్ పాలనకు నిదర్శనం కాదా? పొలిటికల్ గవర్నెన్స్ ముసుగులో ఇన్ని అరాచకాలకు పాల్పడతారా?." అని జగన్ ప్రశ్నించారు.

గడిచిన రెండేళ్లలో...

"గడిచిన రెండేళ్లలో బాలికలు, మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతుంటే నిందితులపై చర్యలు తీసుకోని మీరు ఎవరైనా ప్రశ్నిస్తే మాత్రం వారిపై అక్రమ కేసులు పెట్టడం ఎంత వరకు కరెక్ట్?. మీ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు మహిళలపై అత్యాచారాలు, హత్యలు చేసిన ఘటనలు ఎన్నో ఉన్నా వాళ్లపై ఎందుకు చర్యలు తీసుకోలేదు?. వ్యవస్థలను మీ స్వార్థ రాజకీయాలకు వాడుకోవడం సుపరిపాలనా?. పౌరులకు రక్షణ కల్పించడం, వారు స్వేచ్ఛగా తమ జీవితాలను గడిపేలా చూడ్డం మీ బాధ్యత కాదా?. అలాంటి బాధ్యతలను నిర్వర్తించడంలో మీరు విఫలం చెందడం, పైగా మీరే మీ కక్ష సాధింపుల కోసం శాంతిభద్రతలను దెబ్బతీసి అక్రమ కేసులు, అరెస్టులకు వెన్నుదన్నుగా నిలవడం దుర్మార్గమైన విషయం కాదా?. మీరు ముఖ్యమంత్రిగా ఉండి చేస్తున్న రాజ్యాంగ ఉల్లంఘన కాదా?. ఇలాంటి ఘటనలకు మీరు మూల్యం చెల్లించుకోక తప్పదు. దేవుడు, ప్రజలు మీకు బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉంది!." అని జగన్ హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపైనా, కూటమి ప్రభుత్వంపైనా వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తున్నారని, ప్రత్యేకంగా జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు బనాయిస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తే దేశద్రోహమా అని నిలదీశారు. ఇది జంగిల్ రాజ్ కాదా అని ఆయన ప్రశ్నించారు. సీనియర్ జర్నలిస్టులైన పూడి శ్రీహరి, కేవీఆర్‌లపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్టు జగన్ తెలిపారు. "బీసీ వర్గానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పూడి శ్రీహరి చేసిన తప్పేంటి? అతనిపై అక్రమ కేసులు పెట్టి, ఇంట్లో సోదాలు చేయడానికి అతనేమైనా ఉగ్రవాదా? టెర్రరిస్టా?" అని జగన్ ప్రశ్నించారు. అదేవిధంగా, తెలంగాణకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ కేవీఆర్ ఇంట్లో లేని సమయంలో ఆయన కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేయడం రెడ్‌బుక్ పాలనకు నిదర్శనమని ఆరోపించారు. పొలిటికల్ గవర్నెన్స్ ముసుగులో ఇలాంటి అరాచకాలకు పాల్పడతారా అని నిలదీశారు. గడిచిన రెండేళ్లలో మహిళలు, బాలికలపై జరిగిన ఎన్నో దాడుల ఘటనల్లో నిందితులపై చర్యలు తీసుకోని ప్రభుత్వం, తమను ప్రశ్నించిన వారిపై మాత్రం వెంటనే కేసులు పెడుతోందని జగన్ విమర్శించారు. "మీ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు మహిళలపై అత్యాచారాలు, హత్యలు చేసినా వారిపై చర్యలు తీసుకోలేదు. పౌరులకు రక్షణ కల్పించడంలో విఫలమై, స్వార్థ రాజకీయాల కోసం వ్యవస్థలను దుర్వినియోగం చేయడం సుపరిపాలన అవుతుందా అని జగన్ అన్నారు. ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని, ఈ చర్యలకు కచ్చితంగా మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# వైఎస్ఆర్ ఆశయాలకు జగన్ తూట్లు పొడిచారు

ఉన్నది ఆర్ఎస్ఎస్ పక్షమేనని తేలిపోయిందని ఆమె ధ్వజమెత్తారు. "దత్తపుత్రుడు జగన్ గారి తెర తొలగింది" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కంటే బీజేపీ భజనే జగన్‌కు ముఖ్యమా అని ఆమె ప్రశ్నించారు. పార్లమెంటులో ప్రవేశపెట్టిన అక్రమ డీలిమిటేషన్ బిల్లుకు మద్దతు పలికినందుకు జగన్ సిగ్గుపడాలని అన్నారు. తన ఐదేళ్ల పాలనలో చేసిన అవినీతి, కేసుల నుంచి రక్షణ పొందేందుకే జగన్ బీజేపీకి బానిసగా మారారని షర్మిల తీవ్ర ఆరోపణలు చేశారు. "కేసుల నుంచి రక్షణ కోసం బానిసగా బ్రతకాలా? బీజేపీ బిల్లులకు గొర్రెలా గుడ్డిగా తలాడించాలా? మోదీ మెప్పుకోసం సొంత కాకిలెక్కలు అల్లాలా?" అని నిలదీశారు. మహానేత వైఎస్ఆర్ సిద్ధాంతాలను, విలువలను జగన్ మంటగలిపారని, దీనిపై ఆయన ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు. రాజ్యాంగానికి విఘాతం కలిగించే బిల్లును విపక్షాలు అడ్డుకుంటే, ఆ బిల్లును అడ్డుకోవడం ద్వారా ఏం సాధించారని జగన్ ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ దొంగ బిల్లుకు ఓటేసి జగన్ ఏం సాధించారని, కోట్లాది ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలను గాయపరిచారని మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్‌కు ముడిపెట్టడం జగన్ అవివేకానికి నిదర్శనమని షర్మిల అన్నారు. మహిళల 33 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ సహా ఎవరూ వ్యతిరేకం కాదని, కానీ బీజేపీ ప్రభుత్వం దాని అమలును ఆలస్యం చేసేందుకే డీలిమిటేషన్, జనాభా లెక్కలు అనే నిబంధనలు పెట్టిందని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజనపై తమ పార్టీ వైఖరి స్పష్టంగా ఉందని తెలిపారు. 2026 జనాభా లెక్కలు, కులగణన పూర్తయ్యాక, ఆ గణాంకాల ఆధారంగా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు న్యాయం చేస్తూ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రస్తుతమున్న 543 లోక్‌సభ స్థానాలకే మహిళా రిజర్వేషన్లను వర్తింపజేయాలని కాంగ్రెస్ పార్టీ కోరుతోందని వివరించారు. అధికారిక గణాంకాలు లేకుండానే సీట్లు పెంచి దేశాన్ని ఉద్ధరిస్తున్నామని బీజేపీ చెబితే, జగన్ గుడ్డిగా నమ్మడం రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని షర్మిల అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ అంటే బాబు, జగన్, పవన్ అని, ఈ మూడు పార్టీలూ మోదీ మెప్పుకోసమే పనిచేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో నిజమైన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, ప్రజల హక్కుల కోసం పోరాడుతున్నది తామేనని ఆమె పేర్కొన్నారు. దత్తపుత్రుడు జగన్ తెర తొలగిందని, బీజేపీతో పెట్టుకున్న అక్రమపొత్తు తేటతెల్లమైందని వైఎస్ షర్మిల అన్నారు. డీలిమిటేషన్ బిల్లుపై ఎన్డీఏకు మద్దతుగా నిలబడటంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దక్షిణాదిపై విపక్షాల దెబ్బ.. జనాభా లెక్కలతో రాష్ట్రాలకు అన్యాయం!

చిన్న రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 81 ప్రకారం రాష్ట్రాల మధ్య లోక్‌సభ స్థానాల పంపిణీ ప్రస్తుతం ఫ్రీజ్‌లో (నిలుపుదల) ఉందని లోకేశ్ గుర్తుచేశారు. ఒకవేళ రాజ్యాంగ సవరణ బిల్లులు అమలులోకి రాకపోతే.. 2026 జనగణన తర్వాత కేవలం జనాభా ప్రాతిపదికన స్థానాలను నిర్ణయించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కుటుంబ నియంత్రణ పాటించి, అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న దక్షిణాది రాష్ట్రాలకు ఇది పెను శాపంగా మారుతుందని లోకేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. "మంచి పనితీరు కనబరిచిన రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు ఇవ్వాల్సింది పోయి, వాటి ప్రాతినిధ్యాన్ని తగ్గించడం ఫెడరల్ సమతుల్యతపై నేరుగా దాడి చేయడమే" అని విమర్శించారు. జనాభా నియంత్రణలో విఫలమైన రాష్ట్రాలకు ఎక్కువ రాజకీయ బలం చేకూరి, బాధ్యతగా వ్యవహరించిన రాష్ట్రాలు నష్టపోవడం ప్రజాస్వామ్యానికే విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఈ చారిత్రక తప్పిదానికి ప్రతిపక్ష పార్టీలే బాధ్యత వహించాలని మంత్రి లోకేశ్ అన్నారు. లక్షల హృదయాల ప్రార్థనలు ఓవైపు, మంత్రి నారా లోకేశ్ కృషి మరోవైపు... అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పునర్విక ప్రాణాన్ని నిలబెట్టాయి. కొన్ని నెలలుగా 'సేవ్ పునర్విక' అంటూ సామాజిక మాధ్యమాల్లో సాగిన మానవతా ఉద్యమానికి సార్థకత లభించింది. ఆ పసిమొగ్గకు ప్రాణం నిలిచింది. అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ (టైప్-1) వ్యాధితో ప్రాణాలతో పోరాడుతున్న ఏడాది చిన్నారి పునర్వికకు మంత్రి నారా లోకేష్ రూపంలో అందిన ఆపన్నహస్తం, పునర్జన్మను ప్రసాదించింది. మాటలతో చెప్పలేని ఆవేదన నుంచి ఆనందభాష్పాలు రాల్చే క్షణాలకు ఈ కథ నిలువుటద్దం. అన్నగా అండగా నిలుస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, రూ.16 కోట్ల విలువైన జీవన సంజీవనిని అందించి, ఆ చిట్టి చెల్లెలి చిరునవ్వును కాపాడారు లోకేష్. హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో మంత్రి లోకేష్ సమక్షంలోనే వైద్యులు శనివారం ఉదయం ఆ ఇంజెక్షన్ ను పునర్వికకు అందించారు. ఈ ఘట్టంతో కొన్ని నెలలుగా సాగిన "సేవ్ పునర్విక" ఉద్యమం విజయవంతంగా ఫలించింది. కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన జంపాల మంగళ సురేష్ కుమార్, పుష్పావతి దంపతుల కుమార్తె పునర్విక. క్షవరం వృత్తి చేసుకుని జీవనం సాగించే సురేష్ కుమార్ కుటుంబానికి, తమ కుమార్తెకు ప్రాణాంతక వ్యాధి సోకిందని తెలియడంతో మిన్ను విరిగి మీద పడ్డట్టయింది. పుట్టిన ఆరు నెలలైనా చిన్నారిలో కదలికలు లేకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు, హైదరాబాద్ రెయిన్‌బో ఆసుపత్రిని ఆశ్రయించారు. అక్కడ వైద్యులు పునర్వికకు స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ సోకినట్టు నిర్ధారించారు. ఈ వ్యాధికి అమెరికా నుంచి తెప్పించే రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ ఒక్కటే మార్గమని తేల్చిచెప్పారు.

# సింహం బయటకు వస్తుంటే గుంటనక్కల గుండెల్లో దడ పుడుతోంది

దడ పుడుతుందని, అందుకే కేసీఆర్ జగిత్యాలలో బహిరంగ సభకు వస్తున్నారంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నో కుట్రలకు తెరలేపుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. జగిత్యాలలో మాజీ మంత్రి జీవన్ రెడ్డిని కేటీఆర్, హరీశ్ రావులు కలిశారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ సభ పెడతానంటే అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి చాలా సిల్లీ పాలిటిక్స్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ జగిత్యాల సభకు వస్తున్నారంటే రేవంత్ రెడ్డి మేడిగడ్డకు వెళుతున్నారని అన్నారు. రెండున్నరేళ్లలో మేడిగడ్డ వెళ్లేందుకు ముఖ్యమంత్రికి సమయం లేదా అని ప్రశ్నించారు. ఇక్కడ కేసీఆర్ కీలక బహిరంగ సభ జరుగుతుంటే టీవీలల్లో కేసీఆర్‌తో పాటు తన మేడిగడ్డ పర్యటన కూడా చూపించాలని, అలాగే పత్రికల్లో పతాక శీర్షికన కేసీఆర్‌తో పాటు తన వార్త రావాలనే చిల్లర ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నారని ఆరోపించారు. అలాగే జగిత్యాల వచ్చే రోడ్డు మూడేళ్లలో గుర్తుకు రాలేదు కానీ, ఇప్పుడు కేసీఆర్ సభ అనేసరికి రోడ్డును తవ్విస్తున్నారని మండిపడ్డారు. కోరుట్ల నుంచి ఎవరూ రాకుండా తవ్విస్తున్నారని ఆరోపించారు. గతంలో ఎన్నో బహిరంగ సభలు జరిగాయని, ఇప్పుడు కూడా విజయవంతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి హైట్ మాత్రమే చిన్నది కాదని మెదడు కూడా చిన్నదేనని ఎద్దేవా చేశారు. కాగా, ఎల్లుండి జగిత్యాలలో జరగనున్న బహిరంగ సభలో జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరికతో జగిత్యాలలో పండగ వాతావరణం నెలకొందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. జగిత్యాలలో పార్టీనేతలతో కలిసి ఆయన ప్రెస్‌మీట్ నిర్వహించారు. జగిత్యాల సభను ఎలాగైనా అడ్డుకోవాలని రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఎన్ని కుట్రలు చేసిన ఎట్టిపరిస్థితుల్లో సభను విజయవంతం చేసి తీరుతామన్నారు. రెండేళ్ల నుంచి మేడిగడ్డకు వెళ్లేందుకు సీఎంకు సమయం లేదా అని ప్రశ్నించారు. ఈ నెల 20న జరిగే సభకు సాయంత్రం 5.30 గంటలకు మాజీ సీఎం కేసీఆర్ జగిత్యాల చేరుకుంటారని ఆయన రాకకోసం ప్రజలంతా ఎదురుచూస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన బిల్లు రాజకీయ కుట్రలో భాగమేనని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు కలిసి రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్నాయని ఆరోపించారు. కాగా ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఈ నెల 20 న జగిత్యాలలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఆ సభకు కేసీఆర్ హాజరవుతారు. మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టి.జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరబోతున్న సందర్భంగా జిల్లాలో పండుగ వాతావరణం కనిపిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో జరగనున్న కేసీఆర్' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను మాజీ మంత్రి హరీష్‌రావు, కొప్పుల ఈశ్వర్ , ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులతో కలిసి పరిశీలించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రాజకీయ పునారేకీకరణ జరుగుతుందని వెల్లడించారు. జగిత్యాల నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం అవుతుందని, జగిత్యాల నుంచి బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని దీమాను వ్యక్తం చేశారు. కేసీఆర్ బయటకు వస్తే గుంట నక్కలు బయపడుతున్నాయని పేర్కొన్నారు.

యువతరం న్యూస్ The Voice of youth

ఆదివారం 19-04-2026

# జల సంరక్షణ మనందరి బాధ్యత

డా.చిట్టి నరసమ్మ.

ఎడియంఇ & ప్రిన్సిపల్, కర్నూల్ మెడికల్ కాలేజ్.



కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 18 యువతరం న్యూస్ : జల సంరక్షణ అందరి బాధ్యత అని ప్రతి విద్యార్థి నీటిని పొదుపుగా ఉపయోగించాలని వృధా చేయరాదని తెలుపుతూ వాటర్ బడ్జెట్ గురించి విద్యార్థులకు ప్రిన్సిపల్ వివరించారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మెడికల్ కాలేజీ యందు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులందరూ నీటి సంరక్షించుకోవాలి మానవాళి మనుగడకు నీరే ఆధారమని వివరించారు. అనంతరం మొక్కలు నాటడం జరిగింది. విద్యార్థుల చే నేటి సంరక్షణ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోవైస్ ప్రిన్సిపల్ లు డాక్టర్ హరి చరణ్, డాక్టర్ సిందియా శుభప్రద, కమ్యూనిటీ మెడిసిన్ అసోసియేషన్ ప్రొఫెసర్లు డాక్టర్ అరుణ డాక్టర్ రేణుక డాక్టర్ ప్రసన్న రాణి డాక్టర్ రవి నాయక్ డా. పుష్పలత డాక్టర్ వైష్ణవి, లెక్చరర్ సురేష్ కుమార్ , పీజీ యూజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్, ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు







కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 18 యువతరం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మూడో శనివారం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు , సిబ్బంది కలిసి స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది తమ తమ పోలీస్ స్టేషన్లు, కార్యాలయాల పరిసరాలను శుభ్రపరిచారు. చెత్తాచెదారాలను తొలగించడం, శు భ్రపరచడం, పిచ్చిమొక్కలను తొలగించడం వంటి చర్యలు చేపట్టారు. స్వచ్ఛతతో ఆరోగ్యం సాధ్యమని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పోలీసు అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు





కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 18 యువతరం న్యూస్: వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా పార్టీ ఉపాధ్యక్షులుగా జి. సుమంత్ రెడ్డి , జిల్లా ట్రెజరర్గా మదన్మోహన్ రెడ్డి , జిల్లా యూత్ విభాగం జనరల్ సెక్రటరీగా సద్దల చంద్రశేఖర్ రెడ్డి , జిల్లా యూత్ సెక్రటరీగా బి. బాలుడు నియమితులైన సందర్భంగా వారు కాటసాని రామభూపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి ని, ఆయన సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ ని, యువనాయకుడు వైఎస్ఆర్సిపి యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డి ని పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాణ్యం మండల నాయకులు మాజీ జడ్పీటీసీ సూర్యనారాయణ రెడ్డి, మండల నాయకులు, మాజీ సర్పంచ్లు, ఎంపీపీ లు, ఎంపీటీసీలు, మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మూడవ శనివారం నిర్వహించే "ఎస్ఎస్ఎ " కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణపై అవగాహన మరియు డైట్ ప్రాంగణంలో మొక్కల నాటే కార్యక్రమం





కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 18 యువతరం న్యూస్: కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రతి మూడవ శనివారం నిర్వహించే శాస కార్యక్రమాన్ని ఆసుపత్రి సిబ్బంది ఈరోజు విజయవంతంగా నిర్వహించారు. ఈ నెల "సేవ్ వాటర్" (నీటి సంరక్షణ) అనే థీమ్తో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగంగా డైట్ (డైట్ ) ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె . వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆసుపత్రి వంటి పెద్ద సంస్థలలో నీటి వినియోగం ఎక్కువగా ఉంటుంది. ప్రతి నీటి చుక్కను పొదుపు చేయడం మనందరి బాధ్యత. ఆసుపత్రి సిబ్బంది, రోగులు మరియు వారి సహాయకులు నీటిని వృధా చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడంలో భాగంగా ఈరోజు డైట్ ప్రాంగణంలో మొక్కలను నాటడం జరిగిందన్నారు. నీటిని పొదుపు చేయడంతో పాటు, నాటిన ప్రతి మొక్కను సంరక్షించి ఆసుపత్రి ప్రాంగణాన్ని పచ్చదనంతో నింపడమే మా లక్ష్యం అన్నారు. ఈ శాస ప్రోగ్రామ్ ద్వారా సిబ్బందిలో సామాజిక స్పృహను పెంపొందిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ తో పాటు డిప్యూటీ సూపరింటెండెంట్ డా లక్ష్మీ భాయి , సి ఎస్ ఆర్ ఎం ఓ డా పద్మజ, అడ్మినిస్ట్రేషన్ అధికారులు సింధు సుబ్రహ్మణ్యం, డా శివ బాల, డా కిరణ్ కుమార్, డా సునీల్ ప్రశాంత్, డా క్లింటన్, గ్రేడ్ 2 నర్సింగ్ సూపరింటెండెంట్ గౌరీ అలాగే నర్సింగ్ విద్యార్థినిలు మరియు పారిశుధ్య కార్మికులు, ఇతర ఆసుపత్రి సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# మహిళల భద్రత మనందరి భాధ్యత. ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి





కర్నుడు ప్రతినిది ఏప్రిల్ 18 యువతరం న్యూస్ : నందవరం గ్రామంలో మహిళల భద్రత, బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు సబ్‌డివిజన్ పరిధిలోని నందవరం పోలీస్ స్టేషన్ పరిధిలో నందవరం పట్టణంలో మహిళల భద్రత, బాల్య వివాహాల నివారణ మరియు బాలికల విద్యాభివృద్ధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డీఎస్పీ భార్గవి ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు రూరల్ సీఐ చిరంజీవి, రూరల్ ఎస్సై శ్రీనివాసులు, నందవరం ఎస్సై తిమ్మారెడ్డి మరియు శక్తి టీం సంయుక్తంగా నిర్వహించారు.

**ఈ సందర్భంగా డీఎస్పీ భార్గవి మాట్లాడుతూ ...**

సమాజంలో మహిళలు సురక్షితంగా ఉండే వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. మహిళలపై వేధింపులు, హింస వంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్య వివాహాలు చట్టపరంగా నేరమని, బాలికల భవిష్యత్తును దెబ్బతీసే అంశమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ కుమార్తెల చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలని, చిన్న వయసులో వివాహం చేయకూడదని సూచించారు. వేసవికాలంలో దొంగతనాలు జరిగే అవకాశమున్నందున గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే అసాంఘిక కార్యకలాపాలు అయిన మాట్కా, గ్యాంబ్లింగ్, క్రికెట్ బెట్టింగ్ నిర్వహించిన వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఏదైనా అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎమ్మిగనూరు రూరల్ సీఐ చిరంజీవి మాట్లాడుతూ ...మహిళల విద్యాభివృద్ధి సమాజ పురోగతికి కీలకమని, తల్లిదండ్రులు తమ పిల్లల చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, అతివేగం నివారించాలని అవగాహన కల్పించారు. డీఎస్పీ భార్గవి, ఎమ్మిగనూరు రూరల్ సీఐ చిరంజీవి, రూరల్ ఎస్సై శ్రీనివాసులు, నందవరం ఎస్సై తిమ్మారెడ్డి , గ్రామ మహిళలు మరియు గ్రామస్థులతో కలిసి "బాలికల చదువును ప్రోత్సహించండి బాల్య వివాహాలను అడ్డుకోండి" అని అవగాహన కల్పించారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం



కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్.

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.





కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 18 యువతరం న్యూస్ : ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ , కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్బంగా శనివారం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు. 2026 జనవరి 1 నుండి ఏప్రిల్ 17 వరకు ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై ఈ - చలనాలు నమోదు చేశారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఈ క్రింది విధంగా ఓవర్ స్పీడ్ చేసిన 2,629 మంది పై, హెల్మెట్ లేకుండా వాహనం నడిపిన 2,322 మంది పై , సెల్ ఫోన్ డ్రైవింగ్ చేసిన 635 మంది పై ఈ - చలాన్ జరిమానాలు నమోదు చేశారు. 2,631 డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు, 5,121 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేశారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.

# రైతు బజార్ ద్వారా రైతులు తమ ఉత్పత్తులను విక్రయించుకునేలా తగిన చర్యలు తీసుకోవాలి

నిర్ణీత ధరలకు ఉత్పత్తులను విక్రయించుకోవాలి.

రైతులకు మాత్రమే స్టాళ్లను కేటాయించాలి.

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.





కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 18 యువతరం న్యూస్ : రైతు బజార్ ద్వారా రైతులు తమ ఉత్పత్తులను విక్రయించుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శనివారం స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నగరంలోని సి. క్యాంప్ రైతు బజార్ ను పరిశీలించారు. రైతు బజార్ లో కూరగాయలను విక్రయిస్తున్న వారు, వినియోగదారులతో మాట్లాడి రైతు బజార్ పని తీరును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వ్యర్థమైన కూరగాయలు, ఆకు కూరలతో బయో కంపోస్ట్ పద్ధతి ద్వారా తయారు చేస్తున్న ఎరువుల విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతు బజార్ లో రైతులకు, వినియోగదారులకు తగిన మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, రైతు బజార్ ను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కూరగాయలు విక్రయిస్తున్న రైతులతో మాట్లాడుతూ ఇక్కడ మీకు అంతా బాగుందా, సరైన చోటు దొరుకుతుందా, టాయిలెట్ వసతులు ఎలా ఉన్నాయి అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మీకు ఎంత పొలం ఉంది ? ఎన్ని రకాల పంటలు పండిస్తున్నారు? వాటికి ఎంత ఖర్చు వస్తుంది? పెట్టుబడి పోను ఎంత ఆదాయం వస్తుంది? ప్రతి రోజు ఎంత అమ్మకాలు చేస్తున్నారన అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు ఏమైనా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగినప్పుడు, కొంతమంది స్టాళ్ల కొరత ఉందని చెప్పారు. రైతుల నుండి సమస్యల వివరాలు తీసుకుని, పరిష్కరించగలిగే సమస్యల జాబితాను ఇవ్వాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను ఆదేశించారు. వినియోగదారులతో కూడా కలెక్టర్ మాట్లాడారు. తాజా కూరగాయలు అందుతున్నాయా, నిర్ణీత ధరలకు విక్రయిస్తున్నారా, తూకాల్లో ఏమైనా లోపాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రైతులకు స్టాళ్లను ఎలా కేటాయిస్తున్నారని కలెక్టర్ రైతు బజార్ అధికారులను ఆరా తీశారు. రైతు మా వద్ద నుండి అప్లికేషన్ తీసుకువెళ్లి, దానిపై విఆర్ఓ , ఎంఆర్ఓ మరియు గ్రామ సచివాలయం అధికారుల నుండి ధృవీకరణ పొందిన తర్వాత రైతు బజార్ అధికారులు ఫీల్డ్ ఎంక్వైరీ చేసి, అతను నిజంగా రైతే అని నిర్ధారించుకున్నాక లోపల స్టాల్ కేటాయిస్తామని రైతు బజార్ అధికారులు కలెక్టర్ కి వివరించారు. కూరగాయలు అమ్మే వారిలో దళారీలు ఉండకూడదని, రైతులు మాత్రమే తమ ఉత్పత్తులను విక్రయించుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. రైతు బజార్ అధికారులను ప్రశ్నించారు. అనంతరం వ్యర్థమైన కూరగాయలతో, ఆకు కూరలతో బయో కంపోస్ట్ ఏ విధంగా తయారు చేస్తున్నారని కలెక్టర్ యంత్రాన్ని పరిశీలించారు. తయారు చేసిన వర్మీ కంపోస్ట్ లను రైతులకు అందచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, రైతు బజార్ ఎస్టేట్ అధికారి కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

# "నీటి భద్రత - జలధార - జలహారతి ద్వారా చెరువులు, వాగులు, వంకలలో పూడిక తొలగింపు, అడ్డంకుల నివారణ చర్యలు చేపట్టాం

నీటి నిల్వ ద్వారా భూగర్భ జలమట్టం పెంపు ప్రధాన లక్ష్యం.

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.





కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 18 యువతరం న్యూస్ : నీటి భద్రత జలధార జలహారతి ద్వారాచెరువులు, వాగులు, వంకలలో పూడిక తొలగింపు, అడ్డంకుల నివారణ చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. శనివారం "స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో భాగంగా కోడుమూరు మండలం ఆమడగుంట్ల గ్రామంలో "జలధార - జలహారతి" థీమ్ తో వీబీ జీ రామ్ జీ పథకం కింద పోచమ్మ చెరువులో పూడిక తీత పనులకు కలెక్టర్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షపు నీటిని నిల్వ చేసేందుకు, తద్వారా భూగర్భ జలమట్టాన్ని పెంచేందుకు ప్రభుత్వం "నీటి భద్రత - జలధార - జలహారతి" అనే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా పాత చెరువులు, వాగులు వంకలలో పేరుకుపోయిన పూడికను తీయడం, అడ్డుగా ఉన్న పిచ్చి మొక్కలు, పొదలు రాళ్లను తొలగించి నీరు సాఫీగా ప్రవహించేలా చేసి నీటిని నిల్వ చేయడం ప్రధాన లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిల్వ చేసిన నీరు భూమిలోకి ఇంకడం ద్వారా భూగర్భ జల మట్టాన్ని పెంచుకోగలమన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో భూగర్భ జలమట్టాన్ని 3 మీటర్ల మేర పెంచడమే ప్రధాన లక్ష్యం అన్నారు. ప్రస్తుతం జిల్లాలో సగటున 6.6 మీటర్ల లోతులో నీరు లభ్యమవుతుండగా, కొన్ని ప్రాంతాల్లో అది 10 మీటర్ల వరకు ఉందన్నారు. ఈ 100 రోజుల ప్రణాళిక ద్వారా భూగర్భ జల మట్టాన్ని మెరుగుపరిచి, కనీసం 3 మీటర్ల లోతులోనే నీరు లభించేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా, కూలీలు ఉదయం 6 గంటల నుండి 10 గంటల లోపు పని పూర్తి చేసుకోవాలన్నారు. పని చేసే చోట మెడికల్ కిట్లు, నీటి వసతి మరియు నీడను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఎండలు 42-43 డిగ్రీలు నమోదవుతున్నందున, తగినన్ని నీళ్లు తాగాలన్నారు. మాంసాహారాన్ని తగ్గించి శాకాహారం, మజ్జిగ మరియు కొబ్బరి నీళు తీసుకోవాలన్నారు. గర్భిణీలు మరియు చిన్న పిల్లలు, ముసలివారు ఎండలో బయటకు రాకుండా జాగ్రత్త పడాలన్నారు. ఇంకా ఎవరైనా పనికి రాకుండా ఉంటే వారిని తీసుకురావాలని, చెల్లింపులు కూడా త్వరగా జరుగుతాయని మరియు కేటాయించిన 100 పని దినాలను పూర్తి చేయాలన్నారు. మనం పరిశుభ్రంగా ఉండటమే కాకుండా, మన చుట్టుపక్కల పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. వంట చేసే ముందు, తినే ముందు చేతులను శుభ్రంగా. ప్రతిరోజూ తప్పనిసరిగా స్నానం చేయాలన్నారు. గోర్లను నీట్గా కత్తిరించుకోవాలన్నారు. వంట చేసిన తర్వాత పాత్రలపై మూతలు పెట్టాలని మరియు వండిన వెంటనే తినేయాలన్నారు. వండిన ఆహారాన్ని రెండు రోజుల వరకు ఉంచి తినకూడదన్నారు. ముఖ్యంగా ఎండాకాలంలో ఇది చాలా ప్రమాదం అన్నారు. ప్లాస్టిక్ను ఎక్కువగా వాడకూడదన్నారు. కర్నూలు పట్టణంలోని కె.సి. కెనాల్ను ఉదాహరణగా తీసుకుంటే ఆ కాలువలో మంచి నీరు ప్రవహిస్తుంది, కానీ ప్రజలు అందులో కూడా చెత్త వేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఎంతవరకు అని చేస్తుందనీ, బాధ్యత కేవలం ప్రభుత్వానిదేనా? ప్రజలకు బాధ్యత లేదా? అని కలెక్టర్ ప్రశ్నించారు?? మనమందరం ఆ కె.సి. కెనాల్ నీటినే తాగుతున్నాం కాబట్టి దానిని శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అన్నారు. మన ఇంట్లో కూడా తడి చెత్తను, పొడి చెత్తను వేరు చేసి ఉదయాన్నే పారిశుధ్య సిబ్బంది వచ్చినప్పుడు ఆ చెత్తను వారికి అందించి సహకరించాలన్నారు. పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ లో కాల్ వచ్చినపుడు వాస్తవమే చెప్పాలన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయకూడదన్నారు. ప్లాస్టిక్ మట్టిలో కలిస్తే వేల సంవత్సరాల వరకు అలాగే ఉంటుందన్నారు. మట్టి ఆరోగ్యంగా ఉంటేనే మన ఆరోగ్యం కూడా బాగుంటుందన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, దానికి బదులుగా జ్యూట్ బ్యాగులను వాడటం మంచిదన్నారు. అలాగే నీటిని కూడా చాలా జాగ్రత్తగా వాడుకోవాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా మనం ఒక్కొక్కరు కొంచెం నీటిని పొదుపు చేసినా అది చాలా పెద్ద మార్పుకు కారణమవుతుందన్నారు. అలాగే మన కర్నూలు జిల్లాలో అడవుల శాతం చాలా తక్కువగా ఉందన్నారు. మన భూభాగంతో పోలిస్తే కేవలం 6% మాత్రమే అడవులు ఉన్నాయన్నారు. అందుకే మనం చెట్లను పెంచడంపై కూడా దృష్టి పెట్టాలన్నారు. ఈ ఏడాది ప్రతి ఒక్కరికి ఒక్కొక్క మొక్క ఇస్తామని, జాగ్రత్తగా దయచేసి మీ ఇంటి దగ్గర పెంచుకోవాలన్నారు. కలుషితాన్ని తగ్గించాలి అంటే మొక్కలు కంపల్సరీగా నాటాలన్నారు. బహిరంగంగా మల విసర్జన చేయకూడదన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ టాయిలెట్లు ఉపయోగించాలన్నారు. టాయిలెట్లను నీట్ గా ఉంచుకోవాలన్నారు. ఆడపిల్లలకు 10వ తరగతి అవ్వగానే పెళ్లిళ్లు చేయడం వల్ల కలిగే నష్టాలను (ఆరోగ్య సమస్యలు, కుటుంబ భారం) కలెక్టర్ వివరించారు. ఆడపిల్లలను కనీసం డిగ్రీ వరకు చదివించాలని, అప్పుడే వారు తమ కుటుంబాన్ని మెరుగ్గా చూసుకోగలరని కలెక్టర్ సూచించారు. ఆ కుటుంబం బాగుపడాలన్నా, ఆ ఇంట్లో వెలుగు నిండాలన్నా మీ ఇంట్లో అమ్మాయి చదువుకోవాలన్నారు. ఏ ఇంట్లో అయితే ఆడపిల్ల చదువుకుంటుందో ఆ కుటుంబం, ఆ పిల్లలు అంతా కూడా బాగుంటారన్నారు. ఇంటర్ పర్సెంటేజ్ ఉత్తీర్ణత శాతం లో అమ్మాయిలే 10% ఎక్కువగా పాస్ అయ్యారన్నారు. ఎక్కువ మార్కులతో, ఎక్కువ మంది పాస్ అయ్యారన్నారు. కాబట్టి దయచేసి ఆడపిల్లలను భారం అని అనుకోవద్దన్నారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సభలో పాల్గొని ఉపాధి కూలీలతో కలెక్టర్ "స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్ర" ప్రతిజ్ఞ చేయించి వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్రారెడ్డి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డ్వామా పిడి నరసింహా రెడ్డి, డి పి ఓ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయ ఆవరణలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద ఆంధ్ర కార్యక్రమం



కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 18 యువతరం న్యూస్: జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయ ఆవరణలో డీఎండహెచ్ఓ డా. వై. కామేశ్వర్ ప్రసాద్ , పరిపాలన అధికారి అరుణ మరియు ప్రోగ్రాం ఆఫీసర్స్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది పరిసరాల పరిశుభ్రతతో పాటు నీటి సంరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎండహెచ్ఓ డా. వై. కామేశ్వర్ ప్రసాద్ ప్రసాద్ మాట్లాడుతూ నీరు మన జీవనాధారం అని గుర్తించి దానిని వృధా చేయకుండా బాధ్యతగా వినియోగించాలి, ఇంట్లో మరియు సమాజంలో ఉపయోగించే నీరు పునర్వినియోగాన్ని ప్రోత్సహించాలి, నీటి నిల్వలు లేకుండా దోమలు పెరుగుదల నివారించేందుకు శుభ్రతను ప్రతి ఒక్కరూ నీటి విలువలు గురించి అవగాహన కల్పించి, సమాజ భాగస్వామ్యంతో నీటి సంరక్షణ కార్యక్రమంలో పాల్గొనేలా చేయాలి. జలం జీవం అనే భావముతో నీటిని సంరక్షించడం బాధ్యతగా స్వీకరిస్తున్నము. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ అండ్ బ్లైండ్ కంట్రోల్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. హిమబిందు , డిస్ట్రిక్ట్ సర్వేలెన్సు ఆఫీసర్ డా. విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ బి ఎస్ కే కోఆర్డినేటర్ డా. మహేశ్వర ప్రసాద్, ఎస్ఓ పి. హేమ సుందర్, టీబి మెడికల్ ఆఫీసర్ డా. మల్లికార్జున రెడ్డి, డిపిహెచ్ఎన్ఓ జి. శారదామని, డెమో ప్రకాష్ రాజ్, డిప్యూటీ డెమో షఫీ ఉన్నీసా బేగం, సిహెచ్ఓ అన్నపూర్ణ , ఉప ఆరోగ్య విద్యాధికారి పద్మావతి, మరియు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# భారత చరిత్రలో ఒక చీకటి దినం మహిళా హక్కులపై ప్రతిపక్షాల గొడ్డలిపెట్టు బీజేపీరాష్ట్రనాయకులుకొత్తకాపుహేమసుందర్ రెడ్డి

(డోన్ ప్రతినిధి ఏప్రిల్ 18 యువతరం న్యూస్) : మహిళా సాధికారత గురించి వేదికల మీద గంభీర ఉపన్యాసాలు ఇచ్చే కాంగ్రెస్ పార్టీ మరియు ఇండియా' కూటమి నాయకులారా మీ అసలు రంగు నేడు పార్లమెంటు సాక్షిగా బయటపడింది.అని బీజేపీమాజీరాష్ట్రకిసా మోర్చా ఉపాధ్యక్షులుహేమసుందర్ రెడ్డిఅన్నారు. మహిళా శక్తి వందన అధినియం బిల్లు పట్ల మీ వైఖరి చూస్తుంటే, మీది 'ఇండియా' కూటమి కాదు ఒక మహిళా వ్యతిరేక కూటమి అని స్పష్టమవుతోంది. దేశ జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న చారిత్రక నిర్ణయాన్ని అడ్డుకోవడం అక్షరాలా మహిళలకు మీరు చేసిన ద్రోహం.విపక్షాల మొండి వైఖరి వల్ల నేడు దేశ మహిళలు తమ హక్కులను కోల్పోయారు.అడ్డుకుంది బిల్లును కాదు.. ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని.ప్రధాని నరేంద్ర మోదీ,హోం శాఖ మంత్రివర్యులు అమిత్ షా ప్రతిపక్షాలు లేవనెత్తిన ప్రతి కుంటి సాకుకు, ప్రతి ప్రశ్నకు నిండు సభలో అత్యంత స్పష్టతతో సమాధానమిచ్చారు. అయినా సరే, కేవలం రాజకీయ లబ్ధి కోసం, క్రెడిట్ రాకూడదనే అక్కస్సుతో ఈ బిల్లును అడ్డుకోవడం చూస్తుంటే,కాంగ్రెస్ నిజ స్వరూపం మరోసారి బయటపడింది.గతం నుండి నేటి వరకు.. విచిన్నకర రాజకీయాలే వీరికి ముఖ్యం అధికారంలో ఉన్నప్పుడు నిర్లక్ష్యం దశాబ్దాల పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్,మహిళా బిల్లును కేవలం ఎన్నికల మేనిఫెస్టోలకే పరిమితం చేసింది తప్ప, చిత్తశుద్ధితో అమలు చేయలేదు.పదే పదే అదే కుట్ర మహిళా హక్కులకు తూట్లు పొడవడం కాంగ్రెస్‌కు, వారి మిత్రపక్షాలకు ఇది మొదటిసారి కాదు.ఇది వారు ప్లాన్ ప్రకారం పని కట్టుకొని చేస్తున్న కుట్ర నేడు అడుగడుగునా ఆటంకాలు మోదీ ప్రభుత్వం ఒక సాహసోపేతమైన అడుగు వేస్తుంటే, మద్దతు ఇవ్వాల్సింది పోయి అడ్డుతగలడం వీరి ద్వంద్వ నీతి నిదర్శనం. కుట్రల కూటమి 'ఇండియా'కూటమి నాయకులకు మహిళల అభివృద్ధి కంటే తమ రాజకీయ మనుగడే ముఖ్యమని నేటి ఘటనతో స్పష్టమైంది.మహిళలకు ద్రోహం చేయడంలో వీరంతా ఏకమయ్యారు.మహిళా శక్తికి అడ్డుకట్ట వేయాలని చూస్తున్న ప్రతిపక్షాలకు,కాంగ్రెస్ కూటమికి రాబోయే 2029 ఎన్నికల్లో దేశంలోని ప్రతి ఆడబిడ్డ తగిన గుణపాఠం చెప్పడం ఖాయం.




# నీటి భద్రత మనందరి బాధ్యత - కర్నూలు కలెక్టర్ ఏ.సిరి




కోడుమూరు ఏప్రిల్ 18 యువతరం న్యూస్ : నీటిని సంరక్షించుకునే బాధ్యత మనందరిపై ఉందని ఇదే మన అందరి సమిష్టి బాధ్యత అని కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు. శనివారం నాడు కోడుమూరు మండలం ఆమడగుంట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత ఏపీ ప్రభుత్వం తలపెట్టిన వందరోజుల కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ భూగర్భ జలాల పునరుద్ధరణ చాలా ముఖ్యమని నీటి సంరక్షణ సమాజంలోని అందరి బాధ్యత అని తెలిపారు. ప్రధానంగా పలు చెరువులు మరియు కాలువలు పునరుద్ధరణ , పచ్చదనం పెంపొందించుట, చెరువుల అనుసంధానం వంటి పనులు చేపడుతూ రాష్ట్రంలో భూగర్భ జలాల పునరుద్ధరణ పెంచు తూ నీటిని సంరక్షించుకోవడమే ప్రధాన ధ్యేయంగా ఏపీ ప్రభుత్వం నీటి భద్రత సాగనీటి సంఘాల బాధ్యత అనే కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా చేపడుతుంది. అందులో భాగంగా కోడుమూరు మండలం ఆమడగుంట్ల గ్రామంలో కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి పలు పనులకు భూమి పూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాలలో పచ్చదనం పెంపొందించుకోవాలని, మహిళలతో మాట్లాడుతూ బాలికలకు బాల్య వివాహాలు చేయకుండా ఉన్నత విద్యలు చదివించాలని, ప్రస్తుత వేసవిలో ఉష్ణోగ్రత అధికంగా ఉండడంతో అనవసరంగా బయటకు ఎవరు రాకూడదని జాగ్రత్తగా ఉండాలని తదితర విషయాలను సభలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్, డ్రామా పిడి నరసింహారెడ్డి , పలువురు జిల్లా స్థాయి అధికారులు, కోడుమూరు ఎంపీడీవో ఏసీ. రాముడు, కోడుమూరు ఎమ్మార్వో బి. నాగరాజు , పలువురు మండల స్థాయి అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించిన నాగ తేజశ్రీ

**ఇంటర్ లో నారాయణ రేపల్లె విద్యార్థుల ఘన విజయం వరుసగా నాలుగోసారి సత్తా.**

రేపల్లె, ఏప్రిల్ 18, యువతరం న్యూస్: రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన 2025- 2026 ఇంటర్ మొదటి మరియు ద్వితీయ సంవత్సరం ఫలితాలలో నారాయణ రేపల్లె విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. వరుసగా నాలుగోసారి అద్భుత ఫలితాలు సాధించి విద్యాసంస్థ ఖ్యాతిని మరింత పెంచారు. తమ కళాశాల విద్యార్థిని కోనఫలం గ్రామానికి చెందిన నాగ తేజశ్రీ ఇంటర్ రెండవ సంవత్సరం 1000 మార్కులకు 997 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ కాగిత మాసియ్య తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించిన ఆరుగురు విద్యార్థులు బాపట్ల జిల్లా మరియు రేపల్లె పట్టణంలో మొదటి స్థానంలో నిలిచారన్నారు. మొత్తం ఉత్తీర్ణత శాతం 98.54% సాధించి తమ కళాశాల అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. అదేవిధంగా, ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 1000 మార్కులకు గాను 993 మార్కులు సాధించిన విద్యార్థిని రాష్ట్రంలో ద్వితీయ స్థానం, రేపల్లె పట్టణంలో ప్రథమ స్థానం సాధించింది. ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణత శాతం 96%గా నమోదైంది.ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో ఇంటర్ మొదటి సంవత్సరం (466/470) మార్కులు సాధించిన వారు ధూళిపూడి లహరి నాగ సాయి, బాణావతుల నిత్య, రేపల్లె సాయి దీక్షిత, కోట వాసవి వెంకట సుభాషిని, నిజాంపట్నం జ్ఞానశ్రీ, గరికపాటి అశ్విత ఇంటర్ ద్వితీయ సంవత్సరం: నాగ తేజశ్రీ -- 993/1000 (రాష్ట్ర ద్వితీయ స్థానం), ఎం. భాను శ్రీ -- 990/1000, ఎన్.సంజన -- 990/1000 మార్కులు పొందాలని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థినీలను నారాయణ రేపల్లె ప్రిన్సిపల్ కాగిత మాసియ్య అభినందించి, వారి కృషి, పట్టుదల వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు సాధించాలని ఆకాంక్షించారు. కాగా నాగతేజశ్రీని రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ ఘనంగా సత్కరించారు.



# రైతు సేవ కేంద్రం సిబ్బందికి శిక్షణ కార్యక్రమం







**మండల వ్యవసాయ అధికారి వెంకటరమణాచారి**

అమడగూరు ఏప్రిల్ 18( యువతరం న్యూస్) : అమడగూరు మండల పరిధిలోని వ్యవసాయ అధికారి వెంకటరమణాచారి అధ్యక్షతన పేరవాండ్లపల్లి గ్రామం శనివారం మండల వ్యవసాయ అధికారి వెంకటరమణాచారి అధ్యక్షతన పేరవాండ్లపల్లి గ్రామం మరియు మండల వ్యవసాయ అధికారి కార్యాలయం నందు ఏపీసీన్ఫ్ మరియు రైతు సేవ కేంద్ర సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా హాఫ్ మూన్ మోడల్ ఈ పద్ధతిని పొలాలు బీడుగా ఉండి వర్షాలు తక్కువగా ఉన్న పొలాల్లో ఈ పద్ధతిని అవలంబించడం జరుగుతుంది ఈ పద్ధతిలో అర్ధ చంద్రాకారంలో మట్టికట్టలను వేయడం జరుగుతుంది ఏ అర్ధ చంద్రాకారం దిగువన 13 అడుగుల పొడవు, అర్ధ అడుగు వెడల్పు, ఆరు ఇంచుల లోతు గల గుంతలు తీసి ఈ మట్టిని అర్ధ చంద్రాకారంలో వేయడం జరుగుతుంది ఈ పద్ధతిలో ఆముదము ప్రతి సజ్జా కూరగాయలు ఆకుకూర పంటలు వేయడం జరుగుతుంది, ఈ పద్ధతి వలన నేలను సాగులోకి తీసుకురావచ్చు, అలాగే నేల కోతను కూడా అరికట్టవచ్చు ఈ పద్ధతిలో ఒక శాతం వాలుగా ఉన్న పొలంలో 70 వరకు అర్ధ చంద్రకారాలు, రెండు శాతం వాలుగా ఉన్న పొలంలో 200 వరకు అర్ధ చంద్రకారాలు, మూడు శాతం వాలుగా ఉన్న పొలంలో 350 నుంచి 400 వరకు చేయవచ్చును. పెల్లేటాలిజటిన్ ఈ పద్ధతిని ఎక్కువగా వర్షాధార పంటలలో వాడుతారు ముఖ్యంగా పెద్ద గింజ పంటలైన మొక్కజొన్న, కంది ,చిక్కుడు మొదలగు పంటలలో వాడుతారు, ఈ పద్ధతిలో విత్తనానికి మొదటగా బీజామృతంతో విత్తన శుద్ధి చేస్తారు తర్వాత ఘనజీవామృతంతో తర్వాత బంక మట్టితో చివరగా చివరగా విత్తన శుద్ధి చేస్తారు ఇలా విత్తం శుద్ధి చేసిన విత్తనాలను పది నుంచి 12 గంటల వరకు నీడలో ఆరబెట్టి విత్తుకోవాలి ఇలా విత్తుకోవడం వలన విత్తనానికి ఎప్పుడైతే సరిపడా వర్షం పడుతుందో ఆరు నెలలలోపు అప్పుడు విత్తనం మొలకెత్తడం జరుగుతుంది ఈ ఆరు నెలల వ్యవధి కాలం లోపల ఈ విత్తనానికి ఎటువంటి పురుగులు కానీ తెగులు కానీ ఆశించవు అలాగే విత్తనం కూడా జీవం కోల్పోదు. అలాగే ఈ శిక్షణ కార్యక్రమం నందు ఎటిఎం మోడల్, ఏ గ్రేడ్ మోడల్, సీడ్ బాల్స్ ఏ విధంగా తయారు చేసుకోవాలి గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏ. దామోదర్ రెడ్డి ,న్యా ఏపీసీన్ఫ్ మరియు రైతు సేవా కేంద్ర సిబ్బంది, ఏపీసీన్ఫ్ సిబ్బంది పాల్గొన్నారు సేవ కేంద్ర సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది

# ప్రభుత్వ పాఠశాలకు మైక్ సెట్ విరాళం ఇచ్చిన డాక్టర్. శంకర్ శర్మ





కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 18 యువతరం న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు ఉండడం సంతోషంగా ఉందని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ అన్నారు. కర్నూలు లోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల కు డాక్టర్. శంకర్ శర్మ పెద్ద మైక్ సెట్ విరాళంగా అందించారు. ఈసందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్. శంకర్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతాధికారులు కావాలని కోరారు. ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉన్నందున విద్యార్థులు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. బయట ఆహారం తీసుకోకుండా వసతి గృహంలో అందిస్తున్న వాటిని మాత్రమే తీసుకోవాలని సూచించారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల కు తనవంతు సహాయసహకారాలు భవిష్యత్తులో అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైజల్ వెల్ఫేర్ అధికారి సురేష్ కుమార్, ప్రిన్సిపాల్ అరుణ, సలోమి తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ యాప్ ను వినియోగించు కోవాలి

**వ్యవసాయ అధికారి అమీరు న్నిసా భేగం**



కొత్తపల్లి ఏప్రిల్ 18 యువతరం న్యూస్: రైతులు వ్యవసాయాన్ని గిట్టుబాటుగా మాట్లాడడానికి నూతన సాంకేతికతల డిజిటల్ సేవలను వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి అమ్మిరున్నిసా భేగం తెలిపారు. ఆమె శనివారం మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామ రైతు సేవ కేంద్రంలో రైతులకి వ్యవసాయ అనుబంధ డిజిటల్ యాప్ల పై అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి రైతుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని ఫార్మర్ ఐడి తోనే సంబంధించిన పథకాలు ముడిపడి ఉన్నాయన్నారు. డిజిటల్ యాప్ లో రైతు సేవా కేంద్రం ద్వారా అందిస్తున్న ప్రభుత్వ పథకాలు గురించి సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ సిబ్బంది గోవర్ధన్ మరియు రైతులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి...




కొత్తపల్లి ఏప్రిల్ 18 యువతరం న్యూస్: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారి చింతామణి పిలుపు నిచ్చారు. ఆమె శనివారం మండల కేంద్రం కొత్తపల్లిలో డిప్యూటీ తాసిల్దార్ అరుణ ఎంపీడీవో మేరీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిసాత్మకంగా చేపడుతున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రీసైక్లింగ్ ద్వారా చెత్తను భూమిలో పాతి పెట్టకుండా లేదా కాల్చకుండా పూర్తిగా నివారించడం వల్ల పర్యావరణ పరిరక్షణను కాపాడవచ్చని తెలిపారు. అంతేకాకుండా వ్యర్థరహిత, జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా మనం పర్యావరణానికి జరిగే హానిని నిరోధించి, భావితరాలకు మెరుగైన భూమిని అందించవచ్చని తెలిపారు. అలాగే ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రజలు, విద్యార్థులు కలసికట్టుగా ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి, శుభ్రమైన పర్యావరణం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల ను బలోపేతం చేయాలి



కొత్తపల్లి ఏప్రిల్ 18 యువతరం న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని గోకవరం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సుబ్బారాయుడు అన్నారు. ఆయన శనివారం గోకవరం గ్రామం 26 27 విద్యాసంవత్సరానికి ప్రవేశ లు కల్పించడానికి బడి పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రవేట్ పాఠశాల కన్నా ప్రభుత్వ పాఠశాలలో కల్పించే వసతుల గురించి సౌకర్యాలు గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. విద్యార్థులను ప్రభుత్వ బడిలో చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈదురు గాలులతో వర్షం



కొత్తపల్లి ఏప్రిల్ 18 యువతరం న్యూస్: కొత్తపల్లి మండలంలోని ముసలిమడుగు, గుమ్మడాపురం, సింగరాజుపల్లి గ్రామాల్లో శనివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన ఓ మోస్తారు వర్షం కురిసింది. రహదారి పై నీరు పారాయి. నీటి మునక భూముల్లో సాగు చేసిన నువ్వుల పంటకు ఉపయోగకరంగా ఉంటుందని రైతులు చెబుతున్నారు. కోత కోసి ఆరబెట్టిన మొక్కజొన్న రైతులు ధాన్యం కాపాడుకునేందుకు ఇబ్బందులు పడ్డారు. ఎండ తీవ్రతతో అల్లాడిపోతున్న జనానికి ఈ వర్షంతో ఉపశమనం లభించింది.

# లద్దగిరి సర్పంచ్ హనుమంతు పదవి విరమణ సందర్భంగా వారిని సన్మానించిన ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి

**రాజకీయ దురంధరుడు కోదండరామిరెడ్డి,ని మర్యాదపూర్వకంగా కలసిన ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి.**



(డోన్ ప్రతినిధి ఏప్రిల్ 18 యువతరం న్యూస్ ) : కొడుమూరు మండలం,లద్దగిరి గ్రామంలో సర్పంచ్ హనుమంతు,సర్పంచ్ పదవి విరమణ సందర్భంగా హనుమంతు దంపతులకు శాలువ తో సత్కరించి పూలమాలతో సన్మానించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి,మన్నె చిన్న నాగిరెడ్డి, అనంతరం ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి, లద్దగిరి గ్రామంలో రాజకీయ దురంధరుడు కోదండరామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి,వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చనుగొండ్ల కాశీ విశ్వనాథ్,హరిప్రసాద్ రెడ్డి,బబ్లూ యాదవ్,మురళీ, సురేష్,మనోహర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## రేపల్లెలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలి





రేపల్లె, ఏప్రిల్ 18, యువతరం న్యూస్ : స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర, జల ధార- జల హారతి భాగస్వాములు కావాలని తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు, ముఖ్యమంత్రి దిశానిర్దేశంలో రేపల్లె మున్సిపల్ హైస్కూల్‌లో "స్వర్ణాంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర (ఎస్ ఏ ఎస్ ఏ)" మరియు "జలధార -- జలహారతి" కార్యక్రమాలపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు, ప్రజలకు నీటి సంరక్షణ, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. జల సంరక్షణపై దృష్టి భూగర్భ జల మట్టాలను పెంచడం, వర్షపు నీటి నిల్వ విధానాలు, నీటి వనరుల పునరుద్ధరణ వంటి అంశాలపై అధికారులు వివరించారు. ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని సూచించారు. పాఠశాలలు, రహదారులు, బహిరంగ ప్రదేశాల్లో పరిశుభ్రత పాటించడం, వ్యర్థాల సక్రమ నిర్వహణపై ప్రత్యేకంగా దిశానిర్దేశం చేశారు. స్వచ్ఛత మన ఆరోగ్యానికి ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమాల విజయానికి విద్యార్థులు, యువత, స్థానిక ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు డి ఈ ఓలేటి మధుసూదన్ రావు అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు



ఆస్పరి ఏప్రిల్ 18 యువతరం న్యూస్ : ఈరోజు టీడీపీ సీనియర్ నాయకులు ఆలూరు మాజీ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వైకుంఠం శివ ప్రసాద్ అన్నగారి జన్మదినం సందర్భంగా ఈరోజు మద్దికేరా గ్రామంలో శ్రీ శివ జ్యోతి వృద్ధాశ్రమం నందు అన్నగారు ఇలాగే కలకాలం నవ్వుతూ పదిమంది సాయం చేస్తూ కలకాలం నవ్వుతూ ఉండాలని వారి పేరుపై అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో భాగంగా ఆలూరు మండల ప్రధాన కార్యదర్శి కొమ్మురాజు కురువల్లి గ్రామం గ్రామ అధ్యక్షుడు మల్లయ్య ఐటీడీపి నాయకులు బెట్టింగ్ రాజు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## రంగరాయపురం: 'గ్రామాల అభివృద్ధికి ప్రణాళికబద్ధంగా పని చేయాలి'



విజయనగరం ప్రతినిది ఏప్రిల్ 18 యువతరం న్యూస్: గ్రామాల అభివృద్ధికి ప్రణాళికబద్ధంగా పని చేయాలని ఎంపీడీవో పి.రవికుమార్ కోరారు. బొబ్బిలి మండలం రంగరాయపురం గ్రామ సచివాలయంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. గ్రామాలలో పారిశుధ్య పనుల నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో మౌలిక సౌకర్యాల కల్పనకు పని చేయాలన్నారు.పలు సమస్యలపై చర్చించి పరిష్కారానికి తీర్మానం చేశారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కాలుష్య రహిత పరిశుభ్రమైన వాతావరణంపై ప్రతిజ్ఞ



విజయనగరం ప్రతినిది ఏప్రిల్ 18 యువతరం న్యూస్: వంగరలో శనివారం 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు విద్యార్థులతో అధికారులు ర్యాలీ చేపట్టారు. "ప్లాస్టిక్ వాడకం తగ్గించు.. ప్రకృతిని రక్షించు, నేటి పరిశుభ్రతే రేపటి ఆరోగ్యం" అనే నినాదాలు చేశారు.కాలుష్య రహిత పరిశుభ్రమైన వాతావరణం కోసం ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీవో రాజారావు, యం ఎస్ జి వో ఎస్‌కేఎస్.ప్రసాద్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## విజయనగరం: తుంపర్లు వెదజల్లే యంత్రాన్ని ప్రారంభించిన కలెక్టర్



విజయనగరం ప్రతినిది ఏప్రిల్ 18 యువతరం న్యూస్: వేసవి వేడి నుంచి ఉపశమనం కలిగేందుకు విజయనగరం నగరపాలక సంస్థ ఏర్పాటు చేసిన తుంపర్లు వెదజల్లే యంత్రాన్ని కలెక్టర్ రాంసుందర్ రెడ్డి శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. నిరుపయోగంగా ఉన్న పాత యంత్రాలతో అందరికీ ఉపయోగపడేలా తుంపర్లు వెదజల్లే యంత్రాన్ని తయారుచేసిన మునిసిపల్ ఇంజినీరింగ్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. వేసవిలో ప్రజలు జాగ్రత్తగా మసులుకోవాలని సూచించారు.

## విజయనగరం: రూ.180 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన



విజయనగరం ప్రతినిది ఏప్రిల్ 18 యువతరం న్యూస్: విజయనగరంలోని వేణుగోపాలపురంలో రూ.180 కోట్లతో నిర్మించనున్న 220ఖఎ విద్యుత్ సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన జరిగింది. మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతి, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ శనివారం సంయుక్తంగా శంకుస్థాపన చేశారు. పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా విద్యుత్ సరఫరా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసమే కూటమి ప్రభుత్వం 8 ఎకరాల్లో సబ్ స్టేషన్ ఏర్పాటుకు పూనుకుందని చెప్పారు.

## అశోక్ గజపతిరాజు నివాసంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యుల సందడి: సాదరంగా ఆహ్వానించిన అశోక్ గజపతిరాజు



విజయనగరం ప్రతినిది ఏప్రిల్ 19 యువతరం న్యూస్: విజయనగరం: ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు విజయనగరంలోని గజపతి రాజుల నివాసాన్ని సందర్శించారు. గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు ఆహ్వానం మేరకు ఆయన నివాసానికి చేరుకున్న స్పీకర్ కుటుంబ సభ్యులకు రాజవంశీయులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజు తన నివాసంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు దంపతులకు, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా విందు ఏర్పాటు చేశారు. ఈ మర్యాదపూర్వక భేటీలో స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి, కుమారుడు మరియు టీడీపీ పట్టణ అధ్యక్షుడు చింతకాయల రాజేష్, ఆయన సతీమణి దివ్యశ్రీలు పాల్గొన్నారు. ఇరు కుటుంబాల మధ్య ఈ కలయిక ఎంతో ఆత్మీయంగా సాగింది. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు అశోక్ గజపతిరాజుకు ప్రపంచ ప్రసిద్ధి గాంచిన విశాఖ జిల్లా ఏటికొప్పాక హస్తకళా బొమ్మలను బహుమతిగా అందజేశారు.

## ఉపాధిమస్టర్లను తనిఖీ చేస్తున్న ఎంపీడీవో చంద్రశేఖర్



పాములపాడు ఏప్రిల్ 18 యువతరం న్యూస్ :- మండల పరిధిలోని భానుముక్కల గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపడుతున్న చెరువుల పూడిగా తీత పనులను ఎంపీడీవో చంద్రశేఖర్ ఏపీవో జయంతి పరిశీలించి మాస్టర్లను తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి కూలీలు రోజువారి కూలీవేతనం 307రూపాయలు తక్కువ కాకుండా పనిచేయాలని సూచించారు అదేవిధంగా ఎండలు తీవ్రంగా ఉండడంతో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వాటర్ బాటిల్ వెంటనే తెచ్చుకోవాలని సూచించారు ఎండలు తీవ్రంగా ఉండడంతో కూలీలు తొందరగా పని పనిచేసే విధంగా సర్దుబాటు చేసుకుని చేసుకుని రావాలన్నారు అలాగే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండ్లమూరి వెంకటేశ్వరరావు టెక్నికల్ అసిస్టెంట్ గౌస్ ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు

## అక్షయ తృతీయ లో బాల్య వివాహాలు జరగకుండా చూసుకోవాలి

### చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ వై లక్ష్మణరావు



నాగర్ కర్నూల్ ప్రతినిధి ఏప్రిల్ 18 యువతరం న్యూస్ : అక్షయ తృతీయ లో బాల్య వివాహాలు జరగకుండా చూసుకోవాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ వై లక్ష్మణరావు అన్నారు. లింగాల మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో యాక్సెస్ టు జస్టిస్, కోనేరు ఎన్జీవో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అక్షయ తృతీయ లో ఎక్కువగా వివాహాలు జరుగుతాయని అందులో బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరము కలిసికట్టుగా ఉండి జరగకుండా చూసుకోవాలని మండల చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీకి వారు పిలుపునిచ్చారు . గ్రామస్థాయిలో సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బాలల హక్కుల పరిరక్షణ కమిటీ విజయవంతంగా పనిచేసినప్పుడు బాల్య వివాహాలు రహిత గ్రామంగా తీర్చి దిద్దిన వారము అవుతావని వారన్నారు. అన్ని శాఖల అధికారులు సమద్వయంతో పనిచేసి గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత తమపై ఉండదన్నారు. కార్యక్రమంలో ఎంపీ ఓ రాముడు. డిప్యూటీ తాసిల్దార్ కృష్ణాజి. మండల విద్యాధికారి బషీర్ అహ్మద్. ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ. సఖి సెంటర్ అరుణ. హెల్త్ సూపర్వైజర్. మరియు కోనేరు సంస్థ కో-ఆర్డినేటర్ ఆంజనేయులు. జాకీర్ హుస్సేన్. సురాపూర్ గ్రామ సర్పంచ్ శేఖర్ . జిలుగుపల్లి గ్రామ సర్పంచ్ రవీందర్ నాయక్. జి పి ఓ లు. పంచాయతీ కార్యదర్శులు. అంగన్వాడీ కార్యకర్తలు. ఆశా కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

## మనిషా అప్పలనాయుడు సంతాప సభ



అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్ 19 యువతరం న్యూస్ : చోడవరం నియోజవర్గం రాజాం గ్రామ మాజీ సర్పంచ్ సీనియర్ రాజకీయ నాయకులు కీర్తిశేషులు మరిసా అప్పలనాయుడు సంతాప సభలో చోడవరం జనసేన పార్టీ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు ఈరోజు పాల్గొన్నారు. సభలో రాజు మాట్లాడుతూ అప్పలనాయుడు తో తనకు గల అనుభవాలను గుర్తుచేసుకొన్నారు. ఇంత మంది ప్రజలు వారిపై తమ ప్రేమాభిమానాలు చూపిస్తున్నారంటే రాజకీయాల్లో పదవుల కన్నా పనిచేసే నాయకుడిని ప్రజలు గుర్తుపెట్టుకుంటారు అనడానికి ఇది ఉదాహరణని అన్నారు. తదుపరి శ్రీ పివిఎస్ఎన్ రాజు మాజీ మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ అప్పల నాయుడు కుమారులు శ్రవణ్ , నాని స్థానిక జనసేన పార్టీ నాయకులు ఇతర పార్టీల నాయకులతో కలిసి కీర్తిశేషులు అప్పలనాయుడు విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది.

## ఆధ్యాత్మిక ధ్యాన శిబిరం విజయవంతంప్రముఖుల సమక్షంలో ప్రశాంత వాతావరణం



ఉత్తరాంధ్ర ప్రతినిధి ఏప్రిల్ 18 యువతరం న్యూస్ : శనివారం ప్రశాంతమైన ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించిన ధ్యాన కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. బి. వెంకటేశ్వరరావు (ప్రాక్టికల్ సైంటిస్ట్) ఆధ్వర్యంలో జరిగిన ఈ ధ్యాన శిబిరంలో అనుభవజ్ఞులైన జ్ఞానులు పాల్గొని, పాల్గొన్న వారికి ఆత్మశాంతి, మానసిక ప్రశాంతత ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రాశాంతి పార్క్ సెక్రటరీ రమణయ్య మరికొంతమంది ప్రముఖులు సీనియర్ పిరమిడ్ మాస్టర్స్ వెంకట్, గౌతమ్, ప్రతాప్, కృష్ణారెడ్డి, సుజాత, అలాగే పి వై ఎం ఏ రాజు హాజరై కార్యక్రమాన్ని మరింత ప్రాముఖ్యత కల్పించారు. ధ్యానం ద్వారా మనసు నిర్మలంగా మారుతుందని, రోజువారీ జీవితంలో ఒత్తిడిని తగ్గించుకోవడానికి ఇది ఉత్తమ మార్గమని వక్తలు పేర్కొన్నారు. పాల్గొన్నవారు ఈ శిబిరాన్ని ఎంతో ప్రశంసిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని ఆకాంక్షించారు. మొత్తంగా, ఈ ధ్యాన శిబిరం ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తూ, పాల్గొన్న వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

## పల్లా శ్రీనివాస్ నే మళ్లీ వరించిన రాష్ట్ర టిడిపి అధ్యక్ష పదవి





ఘనంగా సన్మానించిన పార్టీ నాయకులు: అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్ 19 యువతరం న్యూస్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మరలా గాజువాక శాసనసభ్యుడు అయినా పల్లా శ్రీనివాసరావు నే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా రెండవసారి నియమించారు. ఆ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, ఏపీ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొణతాల రత్నకుమారి లు పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి అభినందనలు తెలియజేస్తూ అనకాపల్లి శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి చిత్రపటం అందించి అభినందించి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూకాంబిక అమ్మవారి ఆలయ డైరెక్టర్ పొలిమేర ఆనంద్, కాయల ప్రసన్న, కురాకుల నూకాంబిక అమ్మవారి ఆలయ డైరెక్టర్ పొలిమేర ఆనంద్, కాయల ప్రసన్న, కురాకుల భారతి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల భద్రత పై అనకాపల్లి పోలీసులు అవగాహన ర్యాలీ



అనకాపల్లి జిల్లా ఇన్చార్జ్ ఏప్రిల్ 19 యువతరం న్యూస్ :జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు అనకాపల్లిలో రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం, భద్రతా సామాగ్రి పంపిణీ నిర్వహించారు. అదనపు ఎస్పీ ఎల్. మోహనరావు, డీఎస్పీ ఎం. శ్రావణి ముఖ్య అతిథులుగా విచ్చేసి ట్రాఫిక్ సిబ్బందికి స్టాపర్ బోర్డులు, రేడియం జాకెట్లు, చలువ కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి నెహ్రూ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేశారు. ఎండను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తించే సిబ్బందికి దాతల సహకారంతో రక్షణ పరికరాలు అందించడం అభినందనీయమని అదనపు ఎస్పీ పేర్కొన్నారు.

## ప్రధాని మోదీ నాయకత్వంలో మహిళలకు వారి హక్కులు దక్కేవరకు మా పోరాటం ఆగదు. సురవరం వీరారెడ్డి



పెద్ద దోర్నాల, ఏప్రిల్18,యువతరం న్యూస్: విపక్షాల అసలు స్వరూపం బయటపడింది మహిళా ద్రోహులు ఎవరో తేలిపోయింది. నారీ శక్తికి పెద్దపీట వేస్తూ,దేశాభివృద్ధిలో మహిళలను భాగస్వాములను చేయాలన్న ప్రధాని నరేంద్ర మోదీ దృఢ సంకల్పానికి విపక్షాలు మరోసారి అడ్డుపడ్డాయి. లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును వ్యతిరేకించడం ద్వారా తమ మహిళా వ్యతిరేక వైఖరిని ప్రతిపక్షాలు మరోసారి బహిర్గతం చేసుకున్నాయి. సమాజంలో మహిళా సాధికారత గురించి గొప్పలు చెప్పే పార్టీలు,పార్లమెంట్ సాక్షిగా మహిళా హక్కులను కాలరాయడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనం. కోట్లాది మంది భారతీయ మహిళల కలలను చిదిమేస్తూ, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఈ చారిత్రక బిల్లును వ్యతిరేకించడం క్షమించరాని నేరం మహిళా సాధికారత దిశగా సాగుతున్న ఈ మహా యజ్ఞాన్ని ఎన్ని శక్తులు అడ్డుకున్నా, ప్రధాని మోదీ నాయకత్వంలో మహిళలకు వారి హక్కులు దక్కేవరకు మా పోరాటం ఆగదు మార్కాపురం జిల్లా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సురవరం వీరారెడ్డి తెలియజేశారు.

## గ్రామీణ పేద విద్యార్థులకు ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ





అనకాపల్లి బ్యూరో ఇంచార్జ్ ఏప్రిల్ 18 యువతరం న్యూస్ :అనకాపల్లి జిల్లా పరిధిలో వెలమ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు పాలిటెక్నిక్ ప్రవేశాల కోసం ఉచిత కోచింగ్ నిర్వహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా సంఘ సభ్యుడు, రోలుగుంట మండలం బుచ్చింపేట గ్రామం కు చెందిన అనిమిరెడ్డి రమణ కోచింగ్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన నేటి సమాజంలో విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థులు ఈ ఉచిత కోచింగ్ సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే పిల్లలందరికీ ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. తన సొంత నిధులతో సుమారు వంద మంది విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, వెలమ ఫౌండేషన్ చైర్మన్ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఒక కేసు విషయంలో పోలీస్ స్టేషన్ కు పిలిపించి నాపై సీఐ దాడి చేశాడని ఆత్మకూరు డిఎస్పి కి ఫిర్యాదు చేసిన సోషల్ వర్కర్ కే.నాగరాజు








పాములపాడు ఏప్రిల్ 18 యువతరం న్యూస్ పాములపాడు మండలం :-ఓ కేసు నిమిత్తం పాములపాడు స్టేషన్ కు నన్ను పిలిపించి 41 కింద నోటీసులు తీసుకోవాలని, తీసుకోనందుకు నాపై రూరల్ సిఐ- ఎం.సురేష్ కుమార్ రెడ్డి దాడి చేశాడని సోషల్ వర్కర్ కలబండి నాగరాజు డిఎస్పి- ,, ఆర్.రామాంజీ నాయక్ ఫిర్యాదు చేశారు బాధితుడు సోషల్ వర్కర్ కలబండి.నాగరాజు మాట్లాడుతూ ఒక కేసు నిమిత్తం నోటీసులు తీసుకోవాలని పాములపాడు పోలీస్ స్టేషన్ కు పిలిపించి నాపై దాడి చేశారని తెలిపారు. సీఐ దాడి చేయడంతో శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది ఉండటంతో స్థానికంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స చేయించుకొని, అనంతరం ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని తెలిపారు. అక్కడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేసుకున్న తర్వాత సమత సైనిక్ దళ్ జిల్లా ఉపాధ్యక్షుడు సగినాల.సురేష్, తదితర ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఆత్మకూరు డి.ఎస్.పి- ఆర్. రామాంజీ నాయక్ కి నాపై దాడి చేసిన విషయాన్ని తెలియపరచి, ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

# ఆపదలో ఉన్న 34 కుటుంబాలకు అసరా
# 9.92 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ


మంత్రాలయం టిడిపి ఇన్చార్జి ఎన్ రాఘవేంద్ర రెడ్డి





మంత్రాలయం రూరల్ ఏప్రిల్ 18 (యువతరం న్యూస్ ప్రతినిధి) : మంత్రాలయం టిడిపి ఇన్చార్జి కార్యాలయంలో మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి సీఎం సహాయనిధి చెక్కులను శనివారం ఆయన చేతులు మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోసిగి మండలంలో 14 మందికి, కౌతాళం మండలంలో 12 మందికి, మంత్రాలయం మండలంలో ముగ్గురికి, పెద్దకడుబూరు మండలంలో 5 మందికి మొత్తం 9,92,314 రూపాయల సీఎం సహాయనిధి విలువైన చెక్కులను అందజేశామన్నారు. అలాగే సిఎం సహాయనిధి ద్వారా అనేక పేద, బాధిత కుటుంబాలకు తక్షణ ఉపశమనం కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కష్టాలను తమ కష్టాలుగా భావిస్తూ, అవసరమైన సమయంలో వెంటనే సహాయం అందిస్తున్న నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం నిజంగా ఆదర్శనీయం. ఇలాంటి పథకాల ద్వారా వేలాది కుటుంబాలకు కొత్త ఆశ, భరోసా కలుగుతోంది" అని మంత్రాలయం టిడిపి ఇన్చార్జి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అందరి భాగస్వామ్యంతో జలధార పథకాన్ని విజయవంతం చేయాలి

కలెక్టర్ ఆనంద్

జలధార కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్



పెద్దవడుగూరు ఏప్రిల్ 18 యువతరం న్యూస్: ప్రభుత్వం నీటి నిల్వల కోసం ప్రవేశపెట్టిన జలధార కార్యక్రమాన్ని అందరి భాగస్వామ్యంతో విజయవంతం చేసేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ సూచించారు. స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛఆంధ్రలో భాగంగా శనివారం పెద్దవడుగూరులో ఆయన పర్యటించి జలధార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన పెద్దవంక, ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతల తవ్వకాల పనులను ప్రారంభించిన అనంతరం స్థానిక జే.సీ కల్యాణమండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం మన ప్రాంతాల్లో నీటి నిల్వల లభ్యత తక్కువగా ఉన్నందున వచ్చిన వర్షం నీటిని ఒడిసిపట్టేలా ప్రతిఒక్కరం కృషిచేయాలన్నారు. అన్ని శాఖల సమన్వయంతోపాటు ప్రజల భాగస్వామ్యంతో జలధార కార్యక్రమం పూర్తిచేసేందుకు కృషిచేయాలని చెప్పారు. ఇలా చేయడం వల్ల తాగునీటి సమస్య ఎన్నటికి రాకుండా చేయగలమని తక్కువ నీటితో వ్యవసాయ పంటలను కూడా పండించుకోవచ్చునని చెప్పారు. ప్రభుత్వం రైతులకు రాయితీతో బిందు, తుంపర సేద్య పరికరాలను అందజేస్తున్నందున వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టి నీటి నిల్వలు పెంచేలా చేయాలన్నారు. అలాగే అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు అందుతున్న పోషణ ఫక్వాడ పథకం వల్ల చిన్నారుల్లో శారీరక బరువు పెరడంతోపాటు సమతుల ఆహారం లభిస్తుందని చెప్పారు. అనంతరం కస్తూర్భాగాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన నీటినిల్వలు పలు అంశాలను కలెక్టర్ తిలకించి సంతృప్తిని వ్యక్తంచేశారు. అలాగే స్వచ్ఛకార్మికులు, ఉపాధిహామి కూలీలు వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఎక్కడ సమస్య ఉందో తెలుసుకుని వేతనాలు వచ్చేలా చేస్తామని తెలిపారు. అనంతరం ఆయన జలధార కార్యక్రమాన్ని ప్రారంభించార. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి నాగరాజునాయుడు, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సలీంబాషా, చిన్ననీటిపారుదలశాఖ డిఈ శశిరేఖ, సిడిపిఓసాజిదాబేగం, తహసీల్దారు ఉషారాణి, ఎంపీడీవో బారన్సాహెబ్, ఈఓఆర్ డి శ్రీదేవి, ఏపీవో విజయభారతి,యంఇఓ,రాముడు, సూపర్వైజర్ వెంకటలక్ష్మి,పలు శాఖల ఇంజనీర్లు ఆంజనేయులు,పవన్, నెట్టికంటయ్య, ఎంపీపీ శ్రీదేవి,ఉత్తరకాలువ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ రాజారెడ్డి, తెదేపా జిల్లా అధికార ప్రతినిధి దివాకరరెడ్డి, అరెకటిక కార్పరేషన్ చైర్మన్ హరికృష్ణారావు, మండల కన్వీనర్ నాగేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బూర్గుపేట వేదికగా నేతకాని చైతన్య జిల్లా మహాసభ



ములుగు ప్రతినిధి ఏప్రిల్ 18 యువతరం న్యూస్ : ఏప్రిల్ 19ఆదివారం నాడు ఉదయం 10 గంటలకు ములుగు జిల్లా నేతకాని ప్రజలందరూ బూర్గుపేట (రామప్ప) కు తరలి రావాలని పిలుపు: జిల్లా నాయకులు దుర్గం బానయ్య నేతకాని , జాడి నరేష్ నేతకాని,ములుగు జిల్లా వెంకటాపూర్(రామప్ప) మండలం బూర్గుపేటలో ఈ ఆదివారం తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం జిల్లా మహాసభ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ములుగు జిల్లా ప్రజలు, నాయకులు అందరూ తప్పకుండా భారీగా తరలి వచ్చి ఈ మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా నాయకులు దుర్గం బానయ్య నేతకాని, జాడి నరేష్ నేతకాని పిలుపునిచ్చారు, ఈ మేరకు వారు ఇంకా మాట్లాడుతూ,సమయం సరిపోక నేతకాని సీనియర్ నాయకులకు, చాలా మంది ప్రజలకు తెలియజేయడం లో ఆలస్యం అవుతుందని, అందరూ అన్యత భావించకుండా తప్పకుండా ఈ పత్రిక ప్రకటన ద్వారా ఈ మహాసభకు తరలి రావాలని కోరారు, ఇటీవల విడుదల చేసిన కుల గణన వివరాల్లో మా కుల పేరు ప్రస్తావించకపోవడం పాలకుల పరాకాష్ఠ పాలనకు నిదర్శనం అని, తక్షణమే నేతకాని కులస్థుల అసలు జనగణన ను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఎస్సీ కులాలలో అతి పెద్ద రెండవ కులం అయిన నేతకాని కుల గణన బయటపెడితే , రిజర్వేషన్లు, రాజకీయ వాటాలు ఇవ్వబడుతుందనే కుట్రతో , మా జనాభాను దాచి పెట్టారని, తక్షణమే మన కుల గణనను పూర్తి స్థాయిలో బయట పెట్టాలని డిమాండ్ చేశారు,కేంద్ర గెజిట్లో కూడా మా కుల పేరు లేకపోవడం బాధాకరమని, కేంద్ర గెజిట్ లో మా నేతకాని కుల పేరుని గెజిట్ లో చేర్చాలని డిమాండ్ చేశారు,అలాగే ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో హక్కులు లేక మా కులస్థుల బ్రతుకులు ఆగమవుతున్నాయని, 1/70 , పిసా చట్టాలను పటిష్టం చేస్తూ మా కులస్తులకు ఏజెన్సీ ప్రాంత చట్టాలను వర్తింపజేయాలని లేదంటే మా కులస్తులను కొండకోయ నేతకాని పేరుతో ఎస్టీ కేటగిరి లో చేర్చాలని, మా కులస్థుల ఆర్థిక అభివృద్ధి కొరకు 1000 కోట్లతో ఏజెన్సీ నేతకాని అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేయాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు,ఇంకా ఈ మహా సభకు ముఖ్య అతిథితులుగా ఏజెన్సీ నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి ఈశ్వర్ నేతకాని గారు, రాష్ట్ర నాయకులు ఏజెన్సీ నేతకాని సంఘం ముఖ్య నాయకులు, కుల ప్రజల బాగు కోసం నిరంతరం శ్రమిస్తున్న నేతకాని జన నాయకుడు జాడి శ్రీనివాసరావు నేతకాని , యువ నాయకులు రామటేంకి బాబూరావు నేతకాని, కుమ్మరి వెంకటేశ్వర్లు నేతకాని నాయకులు ఇంకా రాష్ట్ర, జిల్లా, మండలాల సీనియర్ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు.

# స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర పరిశుభ్రత పై గ్రామ ప్రజలకు అవగాహన








స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో జల భద్రతే భవిష్యత్తు

నాయకులు కార్యకర్తలు కలిసి జల సంరక్షణపై ప్రతిజ్ఞ


మంత్రాలయం టీడీపీ ఇంచార్జి నల్లగౌని రాఘవేంద్ర రెడ్డి

పెద్దకడబూరు ఏప్రిల్ 18 (యువతరం న్యూస్ ప్రతినిధి) : మండల పరిధిలోని చిన్నతుంబలం గ్రామంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛాంధ్ర -- స్వర్ణాంధ్ర పరిశుభ్రత పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గ్రామ ప్రజలు కార్యకర్తలు నాయకులతో కలిసి జల సంరక్షణపై ప్రతిజ్ఞ చేసి, గ్రామ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచనలు చేశారు. నీటిని కాపాడితేనే భవిష్యత్తు బలపడుతుంది... జల సంరక్షణను ప్రతి ఇంటి నుంచి ప్రారంభించి ప్రజా ఉద్యమంగా మార్చాలి అని పిలుపునిచ్చారు. స్వచ్ఛమైన గ్రామం -- సుస్థిర అభివృద్ధికి పునాది అని పేర్కొంటూ, చెరువుల పూడికతీత, కాలువల శుభ్రత, భూగర్భ జలాల పెంపు వంటి కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నరవ రమాకాంత్ రెడ్డి,బసలదొడ్డి ఈరన్న, సురేష్ నాయుడు, గోపాల్ రెడ్డి, మల్లికార్జున,సొసైటీ చైర్మన్లు చిన్నతుంబలం నర్సప్ప,నీటి సంఘం అధ్యక్షులు నారాయణ,ఆంజనేయ, ఎల్.ఎల్.సి ఏఈ సైలేష్ రెడ్డి, ఏపీవో చంద్రశేఖర్, ఎల్ ఎల్ సి అధికారులు మరియు చైర్మన్ లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏప్రిల్ 21, 22, 23 తేదీలలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఏకాదశి వార్షిక బ్రహ్మోత్సవాలు





అమలాపురం ప్రతినిధి ఏప్రిల్ 18 యువతరం న్యూస్: అమలాపురం కిమ్స్ మెడికల్ కళాశాల ప్రాంగణంలో గల శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 21, 22 ,23 తేదీలలోవైభవంగా జరగనున్నవి. మొదటి రోజు 21వ తేదీన సాయంత్రం ఐదు గంటలకు గాయకులు, బోధకులు భగవద్గీత ప్రచారకులు భగవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాపకులు మరియు చైర్మన్ బ్రహ్మశ్రీ డాక్టర్ ఎల్.వి గంగాధర శాస్త్రి ఆధ్యాత్మిక ప్రవచనము మరియు వారికి సన్మాన కార్యక్రమం జరుగుతుంది. రెండో రోజు 22వ తేదీన సాయంత్రం ఐదు గంటలకు కళ్యాణ మహోత్సవం మరియు అన్నప్రసాద వితరణ జరుగుతుంది. భక్త మహాశయులు పాల్గొని శ్రీ స్వామివారి కృపాకటాక్షములు పొందవలసింది గా ఫౌండర్ మరియు చైర్మన్ కిమ్స్, ఛాన్స్ లర్ గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ, రాజమహేంద్రవరం. కె.వి.వి సత్యనారాయణ రాజు (చైతన్య రాజు), కిమ్స్ హాస్పిటల్ అండ్ మెడికల్ కాలేజీ మేనేజింగ్ డైరెక్టర్ కే .రవి కిరణ్ వర్మ, కిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కే శశివర్మ ఒక ప్రకటనలో కోరా రు. అమలాపురంలోని కిమ్స్ మెడికల్ కళాశాల ప్రాంగణంలో గల శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ని పూజిస్తే జీవితంలో కష్టాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. ఎంతోమంది రోగులు ఇక్కడ కిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు పొంది ఆరోగ్యంగా ఆనందంగాఇంటికి తిరిగి వెళుతూ శ్రీ వెంకటేశ్వర స్వామిని సేవించుకుని వెళతారు. నిరంతరం భక్తులతో ఈ ఆలయం నిండి ఉంటుంది. వేం.. అనగా పాపాలు, కట... తొలగించే ఈశ్వరుడైన భగవంతుడు అని అర్థం. అనగా భక్తుల పాపాలు ,కష్టాలను తొలగించేవాడు శ్రీ వెంకటేశ్వర స్వామిఅని కలియుగంలో భక్తులు నమ్మకం. జీవుల పాపాలు కష్టాలు తొలగించే సర్వశక్తిమంతుడైన విష్ణుదేవుని అవతార మూర్తి మహిమగల శ్రీ వెంకటేశ్వర స్వామి అని భక్తులు విశ్వసిస్తారు. భక్తుల కష్టాల్లో సహాయపడే సౌమ్య కరుణామయునిగా శ్రీ వెంకటేశ్వర స్వామిని భక్తుల పేర్కొంటారు. నిత్యం "ఓం నమో వెంకటేశాయ" మంత్రం జపించడం వల్ల జీవితంలో కష్టాలు తొలగిపోతాయని భక్తులను నమ్ముతారు భక్తి తత్వం హిందూ ఆధ్యాత్మికతలో భక్తి మార్గానికి చెందిన లోతైన సిద్ధాంతం. ఇది భగవంతుని పట్ల భక్తుని కి అచంచలమైన విశ్వాసం కలిగిస్తుంది. భక్తులు కోరుకున్న కోరికలు తీర్చే వెంకటేశ్వర స్వామిగా భక్తుల్లో అపారమైన విశ్వాసం ఉంది. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరా స్వామి భక్తులను రక్షించేందుకు స్వయంగా భూమిపై అవతరించిన భగవంతుడు గా భక్తుల నమ్మకం గోవిందా! గోవిందా ! అంటూ భక్తితో మనసారా పిలిచిన ప్రతి హృదయం నీ కరుణ లో మునిగితే పాపా లన్ని క్షణంలో పారిపోతాయి..

"భక్తులు హృదయాలలో నిలిచిన శ్రీ వెంకటేశా
నీ రూపం దివ్య రూపం
ఓ వేంకటరమణానీ దర్శనమే మాకు పరమానందం
నీ కృప జీవితానికి సత్యానందం"అంటూ భక్తులు ప్రార్థిస్తూ భక్తిలో మునిగిపోతారు

ఇక్కడ మూడు రోజులపాటు జరిగే ఏకాదశి వార్షిక బ్రహ్మోత్సవాలకు భక్తులు అధికంగా విచ్చేసి స్వామివారిని సేవిస్తారు.

# గ్రీన్ టీ లేదా బ్లాక్ టీ.. ఎందులో ఎక్కువ పోషకాలు ఉంటాయి.. దేన్ని తాగితే మనకు మేలు జరుగుతుంది..?



ఆరోగ్యంగా ఉండేందుకు రోజూ గ్రీన్ టీ తాగాలని వైద్యులు చెబుతుంటారు. అలాగే బ్లాక్ టీని కూడా తాగాలని సూచిస్తుంటారు. గ్రీన్ టీ, బ్లాక్ టీని వేర్వేరుగా తయారు చేస్తారు. వీటి తయారీకి ఉపయోగించే టీ ఆకులు కూడా వేరేగా ఉంటాయి. అయితే కొందరు గ్రీన్ టీని తాగమని చెబితే, కొందరు బ్లాక్ టీ మంచిదని అంటారు. మరి వాస్తవానికి ఈ రెండు టీలలో దేన్ని తాగాల్సి ఉంటుంది..? ఏ టీలో ఎక్కువ పోషకాలు ఉంటాయి..? ఏ టీని రోజూ తాగితే మనం ఆరోగ్యంగా ఉండవచ్చు..? అని చాలా మందికి సందేహాలు కలుగుతుంటాయి. వీటికి వైద్యులు సమాధానాలు చెబుతున్నారు. గ్రీన్ టీ, బ్లాక్ టీ రెండింటికి సంబంధించి తేయాకులను కూడా %ఝుఎవశ్రీశ్రీఋ ంఱఅవఅంఱం% అనే మొక్క నుంచి సేకరిస్తారు. కానీ ఈ ఆకులను వేర్వేరుగా ప్రాసెస్ చేస్తారు. దీంతో గ్రీన్ టీ, సాధారణ టీ రెడీ అవుతాయి. గ్రీన్ టీ గా తయారు అయ్యే ఆకులు కాస్త తక్కువ ప్రాసెస్ చేయబడతాయి. సాధారణ టీ గా మారే ఆకులను ఎక్కువగా ప్రాసెస్ చేస్తారు. వీటిని పొడిగా మారుస్తారు. అనంతరం దీంతో బ్లాక్ టీ తయారు చేసుకోవాల్సి ఉంటుంది. ఆకులను ఉడికించగా తయారు అయ్యే ఆకులను గ్రీన్ టీ ఆకులుగా వ్యవహరిస్తారు. కానీ %ఝుఎవశ్రీశ్రీఋ ంఱఅవఅ-ంఱం% ఆకులను పొడి చేసి పులియ బెట్టడం ద్వారా సాధారణ టీ పొడిని తయారు చేస్తారు. కనుక గ్రీన్ టీ, సాధారణ టీ తయారీ వేరుగా ఉంటుంది. అయితే ఈ రెండు టీలు మనకు దాదాపుగా ఒకేలాంటి లాభాలను అందిస్తాయి. కానీ పోషకాలు మాత్రం భిన్నంగా ఉంటాయి. ఈ రెండు టీలలోనూ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. గ్రీన్ టీలో కాటెకిన్స్ అని పిలవబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. అలాగే బ్లాక్ టీలో థియా ఫ్లేవిన్స్, థియారుబిజిన్స్ అని పిలవబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి భిన్న రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. గ్రీన్ టీని సేవించడం వల్ల కెఫీన్ చాలా తక్కువగా లభిస్తుంది. కానీ బ్లాక్ టీలో కెఫీన్ అధికంగా ఉంటుంది. గ్రీన్ టీ కాస్త చేదుగా, వగరుగా ఉంటే, బ్లాక్ టీ పులిసిన రుచిని కలిగి ఉంటుంది.

క్యాన్సర్లు రాకుండా..

గ్రీన్ టీని సేవించడం వల్ల మనకు శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. ముఖ్యంగా గ్రీన్ టీని తాగితే ఈజీసీజీ అనే సమ్మేళనం లభిస్తుంది. ఇది చాలా శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్గా పనిచేస్తుంది. మన శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగించి వాపులను తగ్గిస్తుంది. క్యాన్సర్ కణాలను నాశనం చేస్తుంది. దీని వల్ల బ్రెస్ట్, ప్రోస్టేట్, కోలన్ వంటి క్యాన్సర్లు రాకుండా నివారించవచ్చు. ఇక బ్లాక్ టీలో టీ పొడి ప్రాసెసింగ్‌కు గురవుతుంది కనుక చాలా వరకు ఈజీసీజీ నశిస్తుంది. అయినప్పటికీ పలు ఇతర యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఈజీసీజీ లాంటి లాభాలనే అందిస్తాయి. కానీ చాలా తక్కువ శక్తివంతమైనవి. కనుక క్యాన్సర్లకు అడ్డుకట్ట వేయడంలో బ్లాక్ టీ కన్నా గ్రీన్ టీ ఎంతో మెరుగ్గా పనిచేస్తుంది. ఇక ఈ రెండు టీలు గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తాగడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

దేన్ని తాగాలి..?

ఇక బ్లాక్ టీని సేవిస్తే శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. ఉత్సాహంగా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. ఈ విషయంలో గ్రీన్ టీ కన్నా బ్లాక్ టీ ఎంతో మెరుగ్గా పనిచేస్తుంది. అయితే మనస్సు ప్రశాంతంగా మారాలంటే మాత్రం గ్రీన్ టీని సేవించాల్సి ఉంటుంది. ఇక అధిక బరువును తగ్గించడంలో బ్లాక్ టీ కన్నా గ్రీన్ టీ ఎంతో ఉత్తమంగా పనిచేస్తుంది. గ్రీన్ టీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మెటబాలిజంను పెంచుతాయి. దీంతో క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. అలాగే ఈ రెండు టీలను తాగడం వల్ల జీర్ణ వ్యవస్థకు ఎంతో మేలు జరుగుతుంది. ఇవి ప్రీ బయోటిక్ ఆహారాలుగా పనిచేస్తాయి.


యువతరం న్యూస్
The Voice of youth
ఆదివారం 19-04-2026

# ఎఫ్‌బీలో ఇక లోకల్




ప్రపంచంలో ఏం జరుగుతున్నది? అనే ఆసక్తి కంటే.. మన చుట్టూ ఏం అవుతున్నదో తెలుసుకోవడానికే ఎక్కువ ఆసక్తి చూపిస్తాం. అందుకే 'లోకల్' ఈవెంట్స్‌కి అంత ప్రాధాన్యం ఇస్తున్నాయి ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్. ప్రాంతీయ వార్తలతో కొన్ని యాప్‌లే అందుబాటులోకి వచ్చాయంటే లోకల్ పవర్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. అందుకే ఫేస్‌బుక్ కూడా మరో అడుగు ముందుకేసి ప్రత్యేకంగా 'లోకల్ ట్యాబ్'ని పరిచయం చేసేందుకు సిద్ధం అవుతున్నది. ట్యాబ్‌లో మనం ఉన్న ప్రాంతంలో చోటు చేసుకునే ఈవెంట్స్, ఇతర ముఖ్యమైన అప్‌డేట్స్ అన్నిటినీ చూపిస్తుంది. ప్రముఖమైన గ్రూప్స్, ముఖ్యమైన నాయకులు, బిజినెస్ అప్‌డేట్స్, అమ్మకాలకు సంబంధించిన వివరాల్ని చూడొచ్చు. రాబోయే వారంలో ఏవైనా ఈవెంట్స్ ఉంటే అలెర్ట్స్ కూడా వస్తాయి. దీంతో ఈ 'లోకల్ ట్యాబ్'తో మీరున్న ప్రాంతంలో ఏం జరుగుతుందో ఇట్టే తెలుసుకోవచ్చు. మరో విషయం ఏంటంటే.. ఫేస్‌బుక్ 'ఎక్స్‌ప్లోర్ ట్యాబ్' పేరుతో మరోటి రానుంది. దాంట్లో మీ ఆసక్తుల మేరకే కంటెంట్ కనిపించేలా ఏర్పాటు చేస్తున్నారు. అంతే.. మీరు ఫేస్‌బుక్‌లో ఎలాంటి కంటెంట్ చూస్తున్నారు అనే ట్రాకింగ్ ఆధారంగా ఈ ఎక్స్‌ప్లోర్ ట్యాబ్ పనిచేస్తుంది. యూజర్ సెంట్రిక్‌గా కావాల్సిన కంటెంట్ మాత్రమే అందించేలా ఏఐతో ముందుకొస్తున్నది ఫేస్‌బుక్. అలాగే, వీడియోలను కూడా నచ్చినట్టుగా చూసేందుకు 'వీడియో ట్యాబ్' రానుంది. వీడియో నిడివి ఆధారంగా ఒకే ట్యాబ్‌లో అన్నిటినీ ఆర్గనైజ్ చేసుకోవచ్చు.

## రోజంతా స్మార్ట్‌ఫోన్‌తోనే సావాసం చేస్తున్నారా జర జాగ్రత్త



నేటితరం 'సెల్'లో చిక్కుకు పోతున్నది. రోజంతా స్మార్ట్‌ఫోన్‌తోనే సావాసం చేస్తున్నది. పగలూరాత్రీ తెరకే అంకితమైపోతున్నది. ఇలా అతిగా ఫోన్‌ను వాడటం.. పిల్లల కమ్యూనికేషన్ సామర్థ్యాలను దెబ్బతీస్తుందనీ, వారిలో మాట్లాడే నైపుణ్యంతోపాటు వినికిడి శక్తికి ఆటంకం కలిగిస్తుందని ఓ పరిశోధనలో తేలింది. పిల్లల్లో స్మార్ట్‌ఫోన్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ఇంగ్లండ్‌లోని కమిషన్ ఫర్ ఒరాసీ ఎడ్యుకేషన్ ఇటీవల ఓ సర్వే చేసింది. 1,007 మందితో పోల్ నిర్వహించి.. పలు విస్తుగొలిపే విషయాలను వెల్లడించింది. స్మార్ట్‌ఫోన్‌ను ఎక్కువగా వాడే పిల్లల్లో జ్ఞాపకశక్తి తగ్గడం గుర్తించినట్లు సర్వేలో తేలింది. బాల్యంలో పిల్లల మెదడు ఎక్కువ అభివృద్ధి చెందుతుందనీ, ఈ సమయంలో మొబైల్ వాడటం వారి మెదడు పనితీరుపై ప్రభావం చూపుతుందని పరిశోధకులు చెబుతున్నారు. కొత్తగా మాటలు నేర్చుకునేవారితోపాటు ఇప్పటికే సమర్థంగా కమ్యూనికేట్ చేసే పిల్లల సామర్థ్యాన్ని కూడా స్మార్ట్‌ఫోన్‌లు దెబ్బతీస్తున్నాయని వారు వెల్లడించారు. ఈ పరిణామాలు భవిష్యత్ యువతలో నైపుణ్యాలను దెబ్బతీసే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే, పిల్లలు స్మార్ట్‌ఫోన్‌లకు బానిసలుగా కాకుండా, ప్రారంభ దశలోనే అడ్డుకోవాలనీ, చదువు ప్రాధాన్యాన్ని వారికి తెలియజేయాలని తల్లిదండ్రులకు సూచిస్తున్నారు. పిల్లలు తమ ఆలోచనలను వ్యక్తీకరించడం, అర్థవంతమైన చర్చలలో పాల్గొనడాన్ని ప్రోత్సహించాలని చెబుతున్నారు.

## 'డిమెన్షియా'ను ఢీ కొడదాం



మారుతున్న జీవనశైలి.. మహిళలను డిమెన్షియా బారిన పడదోస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా డిమెన్షియా బాధితుల సంఖ్య పెరగడం.. ఆందోళన కలిగిస్తున్నది. ఇటీవల నిర్వహించిన ఓ సర్వేలో.. 60 ఏండ్లు, అంతకంటే ఎక్కువ వయసు ఉన్నవారిలో 5 నుంచి 8శాతం మంది డిమెన్షియాతో బాధపడుతున్నారని తేలింది. 85 ఏండ్లు పైబడిన వారిలో ఈ సమస్య 30 నుంచి 50 శాతం వరకూ కనిపిస్తున్నది. ఆసక్తికరంగా.. అల్జీమర్స్‌తో బాధపడుతున్న వారిలో దాదాపు మూడింట రెండొంతుల మంది మహిళలు.. డిమెన్షియా వల్ల ప్రభావితం అవుతున్నారని సర్వే వెల్లడించింది. హార్మోన్ మార్పులు: మెనోపాజ్ దశకు చేరుకున్న మహిళల్లో ఈస్ట్రోజెన్, న్యూరోప్రొటెక్టివ్ లాంటి హార్మోన్‌లు క్షీణించడం ప్రారంభమవుతుంది. ఇది మహిళల్లో జ్ఞాపకశక్తి తగ్గడానికి కారణం అవుతున్నది. ఈస్ట్రోజెన్ హార్మోన్.. మెదడు కణాలను రక్షించడంలో సాయపడుతుందనీ, కణాల మధ్య కమ్యూనికేషన్‌కు ఉపయోగపడుతుందనీ పలు అధ్యయనాలు చెబుతున్నాయి. కాబట్టి, ఈస్ట్రోజెన్ స్థాయిలు తగ్గే మహిళల్లో చిత్తవైకల్యం పెరిగే అవకాశం ఉన్నది. ఆరోగ్య పరిస్థితులు: ఆటో ఇమ్యూన్ వ్యాధులు, మానసిక సమస్యలు కూడా చిత్తవైకల్యానికి దారితీసేవే! డిప్రెషన్ కూడా డిమెన్షియా ప్రమాదాన్ని పెంచుతాయి. మార్పులతోనే సాధ్యం.. మెదడు ఆరోగ్యాన్ని పెంచడంతోపాటు డిమెన్షియా ప్రమాదాన్ని తగ్గించడానికి జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవడం అనివార్యం అంటున్నారు నిపుణులు.

**ఆరోగ్యకరమైన ఆహారం:** ఆహారంలో ఆకు కూరలు, పండ్లు, డ్రై ఫ్రూట్స్‌తోపాటు తృణధాన్యాలు ఉండేలా చూసుకోవాలి. జంక్‌ఫుడ్‌కు వీలైనంత దూరంగా ఉండాలి. ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలను తరచుగా తీసుకుంటే.. మెదడు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది.

**సరైన నిద్ర:** పడుకున్న సమయంలోనే మెదడుకు కాస్తంత విశ్రాంతి దొరుకుతుంది. నిద్ర లేకపోవడం జ్ఞాపకశక్తిని కోల్పోయేలా చేస్తుందని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ నిర్వహించిన ఓ పరిశోధనలో తేలింది. కాబట్టి.. మెదడు చురుగ్గా ఉండాలంటే.. కంటినిండా నిద్ర పోవాల్సిందే!

**వ్యాయామం:** రోజూ వ్యాయామం.. మెదడును నిత్యనూతనంగా ఉంచుతుంది. వ్యాయామంతో మెదడుకు రక్త ప్రవాహం పెరుగుతుంది. తగిన స్థాయిలో ఆక్సిజన్, పోషకాలు అందుతాయి. కొన్ని రకాల వ్యాయామాల వల్ల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుంది. అందుకే, వారంలో కనీసం 150 నిమిషాలైనా వ్యాయామం చేయాలి.

**ఒత్తిడికి చెక్:** పని భారం, కుటుంబ సమస్యలతో ఒత్తిడికి గురవడం కూడా డిమెన్షియాకు కారణమే! ఒత్తిడి వల్ల మెదడులో 'కార్టిసాల్' అనే హార్మోన్ స్థాయిలు పెరిగి.. మెదడు ఆరోగ్యానికి చేటుచేస్తాయి. దీర్ఘకాలంలో మెదడు కణాలను కూడా దెబ్బతీస్తాయి. కాబట్టి, ఒత్తిడిని తగ్గించుకోవడానికి నిత్యం యోగా, ధ్యానం వంటివి అలవాటు చేసుకోవాలి.

# మనం జీవితంలో సక్సెస్ సాధించాలంటే ఈ ప్రత్యేక లక్షణాలను అలవర్చుకోవాలట



ప్రతి ఒక్కరూ జీవితంలో సక్సెస్ కావాలని భావిస్తారు. కానీ అందరూ సక్సెస్ కాలేకపోతారు. ఎందుకంటే విజయం కోరుకున్నంత సులువుగా రాదు. అందుకోసం ఎంతో కృషి చేయాలి. ఎన్నో అలవాట్లు మార్చుకోవాలి. జీవితంలో విజయం సాధించిన చాలా మంది ఎన్నో కష్టాలు దాటి వచ్చిన వారే ఉంటారు. కష్టాలను ఇష్టాలుగా స్వీకరించి ముందుకుసాగే వారే విజయాన్ని సొంతం చేసుకుంటారు. జీవితంలో సక్సెస్ రావాలంటే కష్టమైనా సరే కొన్ని మంచి లక్షణాలు అలవర్చుకోవాలి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

### ఉదయం నిద్ర లేవడం

అందరికీ రోజులో ఉండేది 24 గంటలు మాత్రమే. అయితే ఆ సమయాన్ని ఎవరు ఎక్కువగా ఉపయోగించుకుంటే వాళ్లే విజయం సాధిస్తారు. అందుకోసం మొదట చేయాల్సింది ఉదయాన్నే నిద్ర లేవడం. ఉదయం 5 గంటలకే నిద్రలేవడం అలవాటు చేసుకుంటే రోజులో ఎంతో సమయం మిగులుతుంది.

### పుస్తకాలు చదవడం

విజయం సాధించే వారిలో ఉండే మరో మంచి లక్షణం పుస్తక పఠనం. ఇప్పుడు జీవితంలో గొప్ప స్థానంలో ఉన్న వాళ్లు అందరికీ కచ్చితంగా పుస్తకం చదివే అలవాటు ఉంటుంది. ముఖ్యంగా మోటివేషనల్‌కు సంబంధించిన పుస్తకాలు చదవడంవల్ల మనలో ప్రేరణ కలుగుతుంది. ఒక్కసారి పుస్తకం చదవడం అలవాటు చేసుకుంటే ఆ తర్వాత మీలో వచ్చే మార్పును మీరే స్పష్టంగా గమనిస్తారు.

### ఆరోగ్యాన్ని కాపాడుకోవడం

జీవితంలో అనుకున్నది సాధించాలంటే ముందుగా మన ఆరోగ్యం బాగుండాలి. కాబట్టి ఆరోగ్యం విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. కచ్చితంగా ఉదయం లేవగానే వ్యాయామం చేయాలి. ఆరోగ్యకరమైన ఆహారం మాత్రమే తీసుకోవాలి. రాత్రిళ్లు త్వరగా నిద్రపోవాలి. తక్కువ జబ్బులు పడేవారే ఎక్కువ పనిచేస్తారనే విషయాన్ని గుర్తించాలి.


### పాజిటివ్ థింకింగ్

మీరు ఏం సాధించదల్చుకున్నా ముందుగా దాని గురించి పాజిటివ్‌గా ఆలోచించడం అలవాటు చేసుకోవాలి. పాజిటివ్ ఆలోచనలతో ఉండే వారితో మాత్రమే స్నేహం చేయాలి. కొందరు నిత్యం నెగెటివ్ కామెంట్స్‌తో విసిగిస్తుంటారు. అలాంటి వారితో స్నేహం చేస్తే మీరు కూడా నెగెటివ్‌గానే ఆలోచిస్తారు. కాబట్టి విజయానికి అడ్డంకిగా మారుతుంది.

### వాదనలకు దూరంగా

అనవసరపు వాదనలకు దిగడంవల్ల మనసులో చికాకు కలుగుతుంది. అక్కరకురాని ఆలోచనలతో సమయం వృథా అవుతుంది. కాబట్టి జీవితంలో విజయం సాధించాలంటే ఇతరులతో వాదనలకు దూరంగా ఉండటం ఉత్తమం. విజయం కోసం తపించేవాళ్లు వీలైనంత తక్కువగా వాదిస్తుంటారు. ఎదుటివాళ్ల మాటలు వాదించే పరిస్థితి తెచ్చినా వాదనలకు దూరంగా ఉంటారు.

# సోషల్ లైఫ్‌లో డాక్టరేట్ పొందాలంటే



డ్యూయల్ సిమ్ ఫోన్లే కాదు.. డబుల్.. ట్రిబుల్ సోషల్ మీడియా అకౌంట్‌లు.. వాడేస్తున్నారు. టైమ్ దొరికితే చాలు%లా% స్వైప్ చేస్తూనే ఉంటారు.. లైక్‌లు కొడుతూనే ఉంటారు.. కామెంట్‌ల కంపోజింగ్ చూస్తే కళ్లు తిరగాల్సిందే.. అట్లుంటది మనోళ్ల సోషల్ మీడియా వాడకం. కానీ, ఎప్పుడో.. ఎక్కడినుంచో.. సింపుల్‌గా '%ఎఱ%..' అంటూ ఓ మెసేజ్ వస్తుంది. దానికి మీరు రిట్కప్లై ఇస్తారు. అది మొదలు.. వర్చువల్ వరల్డ్‌లో ఓ యూటర్న్ వస్తుంది. అక్కడ ఆగిపోకుండా.. ముందుకు వెళ్లారంటే ఊహించని ట్విస్టులు ఎదురవుతాయి. వాటి పర్యవసానాలు ఎలా ఉంటాయంటే..

తెలియని వ్యక్తి నుంచి వచ్చిన సందేశాన్ని.. సందేహించకుండా, స్పందిస్తే

అప్పటి వరకూ కష్టపడి కూడబెట్టుకున్న సంపాదన హరించుకుపోవచ్చు.

సిన్సియర్‌గా నిలబెట్టుకున్న మీ క్యారెక్టర్‌పై మచ్చ పడొచ్చు.

రాత్రి పగలు చదివి తెచ్చుకున్న ఉద్యోగం ఊడిపోవచ్చు.

ప్రాణంగా ప్రేమించే భార్య మిమ్మల్ని వదిలిపెట్టొచ్చు.

బెస్ట్ ఫ్రెండ్ శత్రువుగా మారొచ్చు.

ఏంటి? ఇంతలా భయపెట్టేస్తున్నారు!!' అని సందేహించొద్దు. ఇవే కాదు.. ఎంతో క్లిష్టమైన సమస్యలు సోషల్ లైఫ్‌లో చాలామందికి ఎదురవుతున్నాయి. తెలిసీ, తెలియక చేసిన చిన్నచిన్న తప్పిదాలు.. ఎన్నో సమస్యల్ని మోసుకొస్తున్నాయి. అందుకే సోషల్ మీడియాలో లీవిగా, స్మార్ట్‌గా ముందుకు సాగాలంటే? ఇవిగో ఈ చిట్కాల్ని ఫాలో అయిపోండి. అప్పుడు మీరు సోషల్ లైఫ్‌లో డాక్టరేట్ సాధించినట్టే! ఆన్‌లైన్ ఎఫైర్స్‌ని మేనేజ్ చేయడానికి కొన్ని పరిధుల్ని నిర్ణయించుకోవాలి. ఎన్ని సమస్యలు వచ్చినా.. అయినవారితో పంచుకోవాలే తప్ప ఆన్‌లైన్ పరిచయస్తులతో షేర్ చేయొద్దు. రియల్ లైఫ్‌లో ఫ్రెండ్ చెప్పే హాయ్.. వర్చువల్‌గా వచ్చిన ఫ్రెండ్ రిక్వెస్ట్ ఒకటి కాదని గుర్తుంచుకోండి.

### ట్రోల్స్ పొంచి ఉన్నాయ్..

రియల్ కాదుగా.. వర్చువల్ లైఫే కదా అని ఏది కనిపిస్తే దానికి వెంటనే స్పందించొద్దు. వెనకా ముందు ఆలోచించాలి. కనిపించిన కంటెంట్‌కి సంబంధించిన పూర్వాపరాల్ని పరిశీలించాలి. ఒకవేళ ఏదైనా సున్నితమైన అంశంగా అనిపిస్తే.. అంతే సెన్సిటివ్‌గా స్పందించాలి. సోషల్ మీడియాలో అభిప్రాయాల్ని చెప్పడం ఓ ఆర్ట్‌గా భావించాలి. అంతేకాదు.. ఎవరైనా ఏదైనా పోస్ట్ పెడితే దానిపై స్పందించడం వరకూ ఒకేగానీ.. చర్చ జరపడం మానుకోవాలి. నలుగురూ నాలుగు రకాలుగా మాట్లాడేందుకు మీరు ఊతంగా మారొద్దు. సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన కంటెంట్‌ని వ్యక్తిగతంగా స్వీకరించడం మానుకోవాలి. అప్పుడే నెగెటివ్ ఆలోచనలు రాకుండా ఉంటాయి. కంటెంట్ ఏదైనా మంచి తీసుకుని చెడును పక్కకు పెట్టాలి. నోరు జారితే ఎలా వెనక్కి తీసుకోలేమో.. సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన కంటెంట్ కూడా అంతే! ఒక్కసారి పోస్ట్ చేశాక.. మన చేయి దాటి వెళ్లిపోతుంది. అందుకే రాసే భాషపైనే కాదు.. ఫొటోలు.. వీడియోలనూ నిశితంగా పరిశీలించి పోస్ట్ చేయండి. అప్పుడే మీరు ట్రోలర్స్ బారిన పడకుండా ఉంటారు.

### ఎక్కడ తగ్గాలో తెలియాలి

అభిప్రాయాల్ని పంచుకోవడానికే సోషల్ మీడియా వేదికల్ని ఎంచుకుంటాం. పలు అంశాలపై అభిప్రాయాలను పంచుకుంటాం. ఈ క్రమంలో కొన్నిసార్లు అర్థవంతమైన చర్చలు జరగొచ్చు. ఇంకొన్నిసార్లు గాలివాటంగా మారొచ్చు. అలాంటి సందర్భాల్లో చర్చ నుంచి తెలివిగా పక్కకు జరగడం మంచిది. మన వ్యూ పాయింట్స్‌ని బలం చెప్పాలి. మరో విషయం ఏంటంటే.. ఏదైనా అంశంపై అందరూ రెస్పాండ్ అవుతున్నారని మీరూ స్పందించొద్దు. మీకు తెలిస్తేనే దానిపై మాట్లాడండి. గుర్తుంచుకోండి.. మీ స్పందన మరో నలుగురిని ఆలోచింపజేసేలా ఉండాలి. అప్పుడే మీ ప్రొఫైల్‌కి ఫాలోవర్స్, ఫ్యాన్స్ పెరుగుతారు. ఇంకో విషయం ఏంటంటే.. మూడ్ బాగోకపోతే సోషల్ మీడియా వైపు వెళ్లకండి. డిప్రెషన్‌లో ఉన్నప్పుడు మీరు చేసే పోస్టులు భవిష్యత్తులో చిక్కులు తేవచ్చు.

### ఆన్‌లైన్ ఎఫైర్స్‌తో జాగ్రత్త


ఇంట్లో ఫ్యామిలీ సభ్యుల్ని దాటుకుని సోషల్ మీడియా సభ్యుల్ని కూడగట్టుకుంటున్నాం. పేరు, ఫొటో, ప్రొఫైల్ తప్ప మరే ఇతర ప్రూఫ్‌లు లేకుండానే ఫ్రెండ్స్‌ను నెట్‌వర్క్‌గా పెట్టుకుంటున్నాం. రోజంతా ఎన్నో విషయాల్ని పోస్ట్ చేస్తూ పంచుకుంటున్నాం. ఈ క్రమంలోనే కొన్నిసార్లు వ్యక్తిగతమైనవి కూడా షేర్ చేసుకుంటుంటారు. వాటిని ఆసరాగా చేసుకుని జరుగుతున్న మోసాలు ఎన్నో. అందుకే ఈ ఆన్‌లైన్ ఎఫైర్స్‌ని మేనేజ్ చేయడానికి కొన్ని పరిధుల్ని నిర్ణయించుకోవాలి. ఎన్ని సమస్యలు వచ్చినా.. అయినవారితో పంచుకోవాలే తప్ప ఆన్‌లైన్ పరిచయస్తులతో షేర్ చేసుకోవద్దు. రియల్ లైఫ్‌లో ఫ్రెండ్ చెప్పే హాయ్.. వర్చువల్‌గా వచ్చిన ఫ్రెండ్ రిక్వెస్ట్ ఒకటి కాదని గుర్తుంచుకోండి. ఒంటరిగా అనిపిస్తే సోషల్ మీడియా వైపు చూడొద్దు.. ఫ్యామిలీ, ఫ్రెండ్స్ దగ్గరికి వెళ్లండి. ఎందుకంటే.. ఒంటరిగా ఉన్నప్పుడు తప్పులు దొర్లే అవకాశం ఉంటుంది. ఈ పరిస్థితుల్లో చేసే వీడియో చాట్‌లు, పోస్టు చేసే ఫొటోలు, మాట్లాడే కాల్స్.. మీతోపాటు మీ కుటుంబానికీ ఇబ్బందులు తెచ్చిపెట్టొచ్చు.

### కుటుంబమే కరెక్ట్

మనకు ఏ కష్టం వచ్చినా.. కళ్లు కుటుంబం వైపే చూడాలి. వారి నుంచే బలం పొందాలి. ఒకవేళ ఇప్పటికే ఆన్‌లైన్ ఎఫైర్స్‌తో సతమతం అవుతున్నట్లయితే.. ఫ్యామిలీ సపోర్ట్ తీసుకోండి. నిపుణుల్ని సంప్రదించి సలహాలు, సూచనల్ని పాటించండి. సోషల్ మీడియా అనేది మనలోని కళాత్మక ఆలోచనలు పంచుకునే వేదిక మాత్రమే! అంతేకానీ కంట్రోల్ లేని లైఫ్‌ని లీడ్ చేయడానికి అవకాశంగా దాన్ని ఎంచుకోవద్దు. ప్రొఫైల్‌ని క్రియేట్ చేసుకున్నప్పుడే పరిధుల్ని రాసుకోవాలి. జీవిత లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో సోషల్ మీడియాని ఓ సోర్స్‌గా వాడుకోవాలి. విలువైన కంటెంట్‌ని క్రియేట్ చేయాలి. 'పవర్ ఆఫ్ డేటా' అనే ఫార్ములా మర్చిపోకుండా సోషల్ లైఫ్‌లో సక్సెస్‌ఫుల్‌గా ముందుకు సాగిపోవాలి.

### కడుపుబ్బరం కలవరపెడుతోందా

## ఈ చిన్న టిప్స్‌తో చక్కటి పరిష్కారం



ఉరుకులు పరుగుల జీవితంలో సమయానికి భోజనం చేయకపోవడం.. ఫాస్ట్‌ఫుడ్స్, బిర్యానీలు లాంటి మసాలా ఫుడ్స్ తరచూ తీసుకోవడం.. లాంటి కారణాలవల్ల అజీర్తి, గ్యాస్ ట్రబుల్, కడుపుబ్బరం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ సమస్యలతో ప్రాణాపాయం లేకున్నా తీవ్రంగా ఇబ్బంది పెడుతాయి. ఎంత ఇబ్బందిగా ఉంటుందో అనుభవించే వాళ్లకే తెలుస్తుంది. అయితే ఈ గ్యాస్ సమస్యను ఎలాంటి మందులు వాడకుండా వంటింట్లో ఉండే ఒక పదార్థంతో ఈజీగా తగ్గించుకోవచ్చు. మరి ఆ వంటింటి పదార్థం ఏదో.. దాంతో కలిగే ప్రయోజనాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం. వంటింట్లో ఉండే పదార్థాల్లో ఒకటైన వాము జీర్ణ సమస్యలను తగ్గించడంలో బాగా పనిచేస్తుంది. వాములో ఫైబర్, మినరల్స్, విటమిన్‌లు, యాంటీ ఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరిచే గ్యాస్ట్రిక్ జ్యూస్‌ల స్రావానికి తోడ్పడుతాయి. అజీర్ణం కారణంగా వచ్చే అన్ని సమస్యలకు వాము చక్కటి పరిష్కారం చూపుతుంది. ఎసిడిటీ నుంచి తక్షణ ఉపశమనాన్ని అందిస్తుంది. అర స్పూన్ వాములో చిటికెడు ఉప్పు కలిపి నమిలి మింగాలి. ఆ తర్వాత ఒక గ్లాసు గోరువెచ్చని నీళ్లు తాగాలి. లేదంటే పొయ్యి మీద గిన్నె పెట్టి దానిలో ఒక గ్లాసు నీళ్లు పోసి అర స్పూన్ వాము వేసి మరిగించాలి. ఇలా మరిగించిన ఈ నీటిని ఉదయం ఒకసారి, సాయంత్రం ఒకసారి గోరువెచ్చగా తాగాలి. ఇలా చేయడంవల్ల పొట్టలో ఉన్న గ్యాస్ మొత్తం బయటకు వెళ్లి పొట్ట క్లీన్ చేస్తుంది. అదేవిధంగా వాములో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్ సి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి. దాంతో సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు, గొంతు నొప్పి లాంటివి రాకుండా ఉంటాయి. శరీరంలో రక్త సరఫరా బాగా సాగి రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. అంతేగాక వాము కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రణలో ఉంచి గుండె ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. కాబట్టి తరచూ వామును ఏదో ఒక రూపంలో తీసుకునే ప్రయత్నం చేయాలి.

# కర్మాచరణే ఉత్తమోత్తమం

**నియతం కురు కర్మ త్వం కర్మజ్యాయో హ్యా కర్మణః**
**శరీర యాత్రా2పి చ తే న ప్రసిద్ధ్యే ద కర్మణః!**



'అర్జునా! శాస్త్రం విధించిన కర్మలను విధిగా ఆచరించు. కర్మలను ఆచరించకుండుట జడత్వం. జడతకన్నా కర్మాచరణ ఉత్తమం. శరీర పోషణకైనా కర్మాచరణ అవసరం' అని చెబుతున్నాడు శ్రీకృష్ణ పరమాత్మ. అభిప్రాయాలేవీ లేకుండా జనించిన మనం, వయసుతోపాటు అభిప్రాయాలను, ఊహలను పెంచుకుంటూ అపరిమిత జీవితాన్ని పరిమితం చేసుకుంటాం. ప్రతి వ్యక్తి జీవితానికీ ఒక ప్రయోజనం ఉంటుంది. ప్రయోజన భరితమైన ఆలోచనలు ఉన్నతస్థితికి చేరేందుకు సహకరిస్తాయి. క్షత్రియుడిగా అర్జునుడి జీవన ప్రయోజనం ధర్మాన్ని నిలపడం. కానీ, వ్యామోహాత్ముడైన అర్జునుడు, వ్యవస్థ ప్రయోజనాన్ని పణంగా పెట్టి ప్రయోజన భంగకరమైన ఆలోచనలను చేస్తూ టక్లైబ్యత్వాన్ని ఆశ్రయించాడు. మనసును, శరీరాన్ని ఏకోన్ముఖం చేసి పరిశ్రమించాల్సిన సమయంలో చాపల్యంతో నిర్దేశిత కర్మను చేయననడాన్ని మలినమైన భావనలకు ప్రతీకలుగా చెప్పుకోవాలి.

### శరీరం, మనసు, ఉపకరణం, ప్రక్రియ, అదృష్టం..

ఈ అయిదు వ్యక్తి చేసే కర్మల ఫలితాలకు కారణాలు అవుతాయి. మనమంతా 'నేను చేస్తున్నాను' అనే భావనతో, కర్మఫలితాలకు బాధ్యులం అవుతున్నాం. భౌతిక జీవితంలో గృహస్థుగా భార్యాపిల్లల పోషణ, కార్యాలయాలలో అప్పగించిన బాధ్యతలు శ్రద్ధగా నిర్వహించడం శాస్త్ర విహిత కర్మలు. సమాజం వ్యక్తికి జీవనాధారమై నిలుస్తుంది. కాబట్టి సామాజిక బాధ్యతను నిర్వహించడం కర్తవ్యం. అందుకే చేయవలసిన కర్మలను బంధాలుగా భావించడం తప్పవుతుంది. ఇతరుల శ్రమపై ఆధారపడి బతుకుతూ, తాము ఆధ్యాత్మిక జీవన సాధనకై, భౌతిక జీవితాన్ని సన్యసించామని చెప్పుకొంటూ కర్మలను ఆచరించక సోమరిగా బతుకులీడ్చే కర్మసన్యాసులకు భౌతిక జీవితమూ, ఆధ్యాత్మిక జీవితమూ రెండూ ఫలించవు. 'నేను చేస్తున్నాను' అనే భావన అహంకారంగా పరిణామం చెంది, మనలోని అభిప్రాయాలకు, ఇష్టాయిష్టాలకు ప్రతినిధిగా, జీవితం ఇలా ఉండాలని నిర్వచిస్తుంది. మలినమైన అభిప్రాయాల బంధనాలలో చిక్కుకున్న వ్యక్తిలోని సామర్థ్యం తగ్గిపోతుంది. అలాంటి బంధనాలు పిరికితనాన్ని ప్రసాదిస్తాయి. ధైర్యం జీవితాన్ని రసమయం చేస్తుంది. ధైర్యంలేని వ్యక్తి సత్యాన్ని ఆదరించలేడు. విజ్ఞతతో ఆలోచించే వ్యక్తి పరిమితులను దాటి దర్శించగలడు. 'నేను కార్య నిర్వహణలో ఉపకారణాన్ని' మాత్రమే అనే భావనతో నిర్దేశిత కర్మలను శ్రద్ధతో, అంతఃకరణ శుద్ధితో, ఫలితాపేక్ష లేకుండా ఆచరిస్తే అది బంధనాల నుంచి నెమ్మదిగా విముక్తులను చేస్తుంది. శరీరం, మనసు, ఆత్మల సమ్మేళనమే జీవితం. శరీరానికి భయం, ఆకలి, భోగాలపై ఆసక్తి ఉంటుంది. మృత్యుభయం వల్ల ఆకలి కలుగుతుంది. ఆకలిని శాంతింపజేసుకునే ప్రయత్నంలో శరీరం భోగాలను కోరుకుంటుంది. కామాదులకు భోగేచ్ఛ కారణమవుతుంది. మనసుకు నిర్దిష్టమైన పనులు లేకపోయినా.

# నాగార్జున కూలీతో ట్రెండ్ సెట్ చేస్తాడా?




టాలీవుడ్‌లో కింగ్ నాగార్జున శైలి ప్రత్యేకం. న్యూ టాలెంట్‌ని ఇండస్ట్రీకి పరిచయం చేయడంలో ముందుండి ఎంతో మంది టాలెంటెడ్ డైరెక్టర్లని పరిచయం చేసిన ఘనత ఆయన సొంతం. కొత్త టాలెంట్‌ని ఆయన ఎంకరేజ్ చేసి ఉండకపోతే ట్రెండ్ సెట్టర్ లాంటి %-%శివ%-% వెలుగు చూసేది కాదు. రామ్ గోపాల్ వర్మ లాంటి దర్శకుడు ఇండస్ట్రీకి పరిచయమయ్యేవాడు కాదు. ఇలా ఎంత మంది డైరెక్టర్లని, టెక్నీషియన్‌లని నాగ్ ఇండస్ట్రీకి పరిచయం చేసి ఎన్నో కొత్త ప్రయోగాలు చేశారు.ఓ దశలో సెల్యూలాయిడ్ సైంటిస్ట్ అనిపించుకున్నారు. అయితే గత రెండు.. మూడేళ్లుగా నాగార్జున వరుస ఫ్లాపులతో ఏం చేయాలో తెలియని స్థితికి వెళ్లిపోయారు. సమకాలీన హీరోలైన చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్ హిట్‌లు, బ్లాక్ బస్టర్లు ఇస్తుంటే నాగ్ మాత్రం ఫ్లాపులతో షాకులిచ్చారు. ఈ క్రమంలోనే ఆయన తన పంథా మార్చుకుని కేవలం హీరో క్యారెక్టర్లు మాత్రమే చేస్తానని భీష్మించుకు కూర్చోకుండా కథకు కీలకంగా ఉండే పాత్రలకు సై అంటూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు.ఈ క్రమంలో ఆయన నటించిన 'కుబేర' మంచి హిట్ అనిపించుకుని బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లని రాబట్టి ఔరా అనిపించింది. ఈ మూవీతో పాటు నాగార్జున మరో క్రేజీ సినిమాలోనూ కీలక పాత్రలో నటించారు. అదే సూపర్ స్టార్ రజనీకాంత్ %-%కూలీ%-%. లోకేష్ కనగరాజ్ డైరెక్ట్ చేసిన ఈ సినిమా ఆగస్టు 14న భారీ స్థాయిలో పాన్ ఇండియా మూవీగా రిలీజ్ కాబోతోంది. ఇందులో కింగ్ సిమోన్ అనే పవర్ ఫుల్ డాన్‌గా కనిపించి ఫ్యాన్స్‌తో పాటు సినీ లవర్స్‌ని ఆశ్చర్యపరచబోతున్నారు.ఇంత వరకు ఎన్నడూ చేయని క్యారెక్టర్‌లో కింగ్ నాగ్ కనిపించబోతున్నారు. ఇదే విషయాన్ని ఇటీవల దర్శకుడు లోకేష్ కనగరాజ్ వెల్లడించాడు. ఎనిమిది సార్లు ఈ క్యారెక్టర్ కోసం నాగార్జునకు నరేషన్ ఇచ్చానని, ఆ తరువాతే ఆయన ఓకే చేశారని తెలిపాడు. నాగార్జున కోసం నాలుగు నెలలు ఎదురు చూశామని, తనతో పాటు రజనీకాంత్ కూడా ఆయన కోసం ఎదురు చూశారని చెప్పుకొచ్చాడు. ఇక ఈ క్యారెక్టర్ చేస్తున్నప్పుడు నాగార్జున తన 40ఏళ్ల కెరీర్‌లో వాడని పదాలని వాడారని, ఈ క్యారెక్టర్‌లో ఆయనని ప్రేక్షకులు అంగీకరిస్తారా? అని నాగార్జునకు కొంత అనుమానంగా ఉందని చెప్పాడు.కింగ్ నాగ్‌ని ఈ మూవీలో లోకేష్ కనగరాజ్ సరికొత్త తరహాలో స్టైలిష్‌గా ప్రజెంజ్ చేసినట్టుగా తెలుస్తోంది. తనదైన మార్కు నటనతో నాగ్ ఖచ్చితంగా అందరిని డామినేట్ చేస్తాడని ఫ్యాన్స్‌తో పాటు టీమ్ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఈ సినిమా బ్లాక్ బస్టర్ అయితే నాగార్జున %-%కూలీ%-%తో ట్రెండ్ సెట్ చేస్తాడనిడంలో ఎలాంటి సందేహం లేదని ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తోంది.

# బంగారు వర్ణంలో మెరుస్తున్న జాన్వీ కుమారి

అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలుగా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన జాన్వీ కపూర్ చాలా తక్కువ సమయంలోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపును దక్కించుకుంది. తల్లి పేరు, తండ్రి బ్రాండ్ ఇమేజ్‌ను వినియోగించుకోకుండానే సినిమా ఆఫర్లు దక్కించుకునే స్థాయికి ఎదిగింది. బాలీవుడ్‌లో ఈమె చేసిన మొదటి సినిమా నుంచి మొన్న వచ్చిన హోమ్బౌండ్ సినిమా వరకు నిరాశనే మిగిల్చాయి. కొన్ని సినిమాలు నటిగా గుర్తింపు తెచ్చి పెట్టినప్పటికీ ఏ ఒక్క సినిమా కమర్షియల్‌గా బ్లాక్ బస్టర్ విజయాలను సొంతం చేసుకోలేక పోయాయి. దాంతో ఈ అమ్మడు బాలీవుడ్ నుంచి టాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చింది. తెలుగులో ఈమె చేసిన దేవర సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది.దేవర విజయంతో టాలీవుడ్‌లో వరుస ఆఫర్లను ఈ అమ్మడు సొంతం







చేసుకుంటుంది. ఇప్పటికే రామ్ చరణ్ తో కలిసి బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న భారీ బడ్జెట్ మూవీలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మరో తెలుగు సినిమాకు కమిట్ అయిన జాన్వీ వచ్చే ఏడాదిలో ఆ సినిమా షూటింగ్‌లో పాల్గొనే అవకాశాలు ఉన్నాయి. తెలుగులో వరుస ఆఫర్లు వస్తున్నా ఆచితూచి సినిమాలను ఎంపిక చేసుకుంటున్న జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో మాత్రం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో సందడి చేసేందుకు గాను రెడీ అవుతోంది. త్వరలో జాన్వీ కపూర్ 'సన్నీ సంస్కారీ కి తులసి కుమారి' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ సినిమాలో తులసి కుమారి పాత్రలో జాన్వీ కపూర్ కనిపించబోతుంది.ఇప్పటికే విడుదల కావాల్సిన ఈ సినిమా వాయిదాల మీద వాయిదాలు పడుతూ వస్తోంది. మొన్నటి వరకు సెప్టెంబర్‌లో ఈ సినిమాను విడుదల చేస్తామంటూ చెబుతూ వచ్చిన మేకర్స్ ఇప్పుడు కొత్త డేట్‌ను అక్టోబర్‌కి మార్చారు. అక్టోబర్ 2, 2025న ఈ సినిమాను విడుదల చేయబోతున్నట్లుగా అధికారికంగా ప్రకటన వచ్చింది. కొత్త విడుదల తేదీని ప్రకటించేందుకు గాను మేకర్స్ జాన్వీ కపూర్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఆ పోస్టర్‌లో తులసి కుమారిగా జాన్వీ కపూర్‌ను చూడవచ్చు. చీర కట్టులో జాన్వీ కపూర్ నడుము అందం చూపిస్తూ కవ్విస్తుంది. బంగారు వర్ణపు బ్యాగ్ గ్రౌండ్‌తో పాటు, అదే కలర్ చీర, బ్లౌజ్ ధరించిన జాన్వీ కపూర్ చూపు తిప్పనివ్వడం లేదు.తులసి కుమారి పాత్ర కాస్త బోల్డ్‌గా ఉంటుందని, జాన్వీ కపూర్ గతంతో పోల్చితే ఈ సినిమాలో నటనతో మరింతగా మెప్పించడం ఖాయం అంటూ మేకర్స్ అంటున్నారు. టైటిల్ రోల్ పోషిస్తుంది కనుక ఖచ్చితంగా జాన్వీ కపూర్ నుంచి ప్రేక్షకులు నటనతో పాటు, అందాల ఆరబోత కాస్త ఎక్కువగానే ఆశిస్తారు. కనుక సినిమాలో ఖచ్చితంగా ఆ రెండు అంతకు మించి ఉండే అవకాశాలు ఉన్నాయి. ఈ పోస్టర్‌ను చూస్తూ ఉంటే జాన్వీ కపూర్ అందాల ఆరబోతను ఈ సినిమాలో దండిగానే చూస్తాము అనే విశ్వాసం ను అభిమానులు వ్యక్తం చేస్తున్నారు. బాలీవుడ్‌లో ఇప్పటి వరకు దక్కించుకోని కమర్షియల్ విజయాన్ని తులసి కుమారిగా జాన్వీ కపూర్ అందుకుంటుందా అనేది చూడాలి.

# 150 అనాధ ఆశ్రమాలను దత్తత తీసుకున్న మెగా కోడలు!



మెగా కోడలు ఉపాసన సామాజిక కార్యక్రమాల్లో ఎంతో చొరవ చూపిస్తుంటారు. సోషల్ మీడియా వేదికగా వీలైనంత వరకూ అవేర్ నేస్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుంటారు. % మెగా కోడలు ఉపాసన సామాజిక కార్యక్రమాల్లో ఎంతో చొరవ చూపిస్తుంటారు. సోషల్ మీడియా వేదికగా వీలైనంత వరకూ అవేర్ నేస్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుంటారు. ఆరోగ్యానికి సంబంధించిన విషయాలతో పాటు వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన అంశాలు మాట్లాడుతుంటారు. అలాగే అనేక సేవా కార్యక్రమాలు చేస్తుంటారు. ఈ మధ్య కాలంలో ఇలాంటి విషయాలపట్ల మరింత చురుకుగా పనిచేస్తున్నారు. తాజాగా ఉపాసన ఏకంగా 150 అనాధ ఆశ్రమాలను దత్తత తీసుకున్నారు. ఇక నుంచి వాటి బాద్యత మొత్తం ఉపాసన చూసుకుంటారు. అనాధ బాలలు, వృద్ధులు పట్ల సహృదయంతో ఉపాసన ముందుకు కదలడం అన్నది ఎంతో గొప్ప విష యం. వాళ్లతో ఉపాసన మేమేకమవుతోన్న తీరు చూస్తుంటే? ఉపాసన మనసు ఎంత గొప్పదన్నది హైలైట్ అవుతుంది. 150 అనాధ శ్రమాల్లో వాళ్లకు కావాల్సిన అన్ని రకాల మౌళిక వసతులు కల్పిస్తున్నారు. అలాగే పండగలు..పబ్బాలు సమయంలో కూడా ఉపాసన ప్రత్యేకంగా ఇకపై పర్యటించే అవకాశం ఉంది. అనాధలంటే ఎవరూ లేని వారు కాబట్టి తమకు తోడుగా తాను ఉన్నానని భరోసా అన్ని రకాలుగా కల్పి స్తున్నారు. ఇప్పటికే అపోలా సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి. తాజాగా 150 ఆశ్రమాలు కూడా తోడవ్వడంతో ఉపాసన మరింత బిజీగా ఉండనున్నారు. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో యాక్టివిటీ కూడా తగ్గించారు. చరణ్ కుసంబంధించిన విషయమో...అత్తమ్మకు సంబంధం చిన విషయాలు అప్పుడప్పుడు పంచుకునేవారు. కానీ ఇప్పుడు అవి కూడా తగ్గాయి. అపోలా సహా సేవా కార్యక్రమాల్లో మరింత బిజీ అవ్వడంతోనే ఇంటి విషయాలకు ప్రాధాన్యత తగ్గించినట్లు కనిపిస్తుంది. ఉపాసన చేస్తోన్న ఈ సేవా కార్యక్రమాల విషయంలో రామ్ చరణ్ ఎంతో గర్విస్తున్నారు. ఇప్పటికే చిరంజీవి బ్లండ్ బ్యాక్ పేరిట పలు సేవా కార్యక్రమాలు జరుగుతోన్న సంగతి తెలిసిందే.

# రిలీజ్ కు ముందే రికార్డులు సృష్టిస్తున్న పెది




కొన్ని సినిమాలు రిలీజయ్యాక అందులో ఉన్న కంటెంట్ తో వార్తల్లో నిలిస్తే, మరికొన్ని సినిమాలు అందులో ఎలాంటి కంటెంట్ లేకపోవడంతో వార్తల్లో నిలుస్తాయి. ఇంకొన్ని సినిమాలైతే రిలీజ్ కు ముందే వివిధ అంశాలతో వార్తల్లో నిలవడమే కాకుండా రికార్డులు కూడా సృష్టిస్తాయి. ఇప్పుడు అలా ఓ తెలుగు సినిమా రికార్డు సృష్టించింది. అదే పెద్ది.గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా సినిమా పెద్ది. 1980 నేపథ్యంలో విలేజ్ బ్యాక్ డ్రాప్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా అనౌన్స్‌మెంట్ తోనే మంచి అంచనాలను కలిగించింది. పెద్ది కోసం బుచ్చిబాబు విజన్ చాలా గొప్పగా ఉందని అతనితో పరిచయమున్న ప్రతీ ఒక్కరూ చెప్తున్నారు.భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతుంది. పెద్ది సినిమాను బుచ్చిబాబు విలేజ్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కిస్తున్న కారణంతో సినిమా మొత్తాన్ని విజయనగరంలోనే షూట్ చేయాల్సి ఉంది. అందుకోసం మేకర్స్ హైదరాబాద్ కు దగ్గర్లోనే విజయనగరంను సెట్ వేస్తున్నట్టు తెలుస్తోంది. అయితే ఆ సెట్ కేవలం ఇల్లు మాత్రమే కాదు, విజయనగరం రోడ్లు, రైల్వే స్టేషన్, ఆఖరికి అలనాటి స్పోర్ట్స్ స్టేడియంను కూడా సెట్స్ వేస్తున్నారట.ఆర్ట్ డైరెక్టర్ అవినాష్ కొల్లా ఈ సెట్ కు నేతృత్వం వహిస్తున్నారట. ఇవన్నీ వింటుంటే పెద్ది బడ్జెట్ చాలా భారీగానే అయ్యేట్టుంది. మొదట్లో రూ.250 కోట్లతో మొదలైన ఈ సినిమా ఇప్పటికే రూ.300 కోట్లు దాటిందని సమాచారం. సెట్స్, పోస్ట్ ప్రొడక్షన్ పూర్తయ్యే నాటికి ఇంకా పెరిగే ఛాన్సుంది. అయితే ఇంత భారీ బడ్జెట్ తో రూపొందుతున్న పెద్దికి బిజినెస్ కూడా అదే రేంజ్ లో జరిగే అవకాశముంది.అందులో భాగంగానే ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ పెద్ది డిజిటల్ రైట్స్ ను రూ.105 కోట్ల భారీ మొత్తానికి సొంతం చేసుకుందని సమాచారం. ఒక తెలుగు సినిమాకు వచ్చిన ఓటీటీ డీల్స్ లో ఇప్పటివరకు ఇదే ఎక్కువ. పెద్ది రేంజ్ ను ఈ అంశాలే విపరీతంగా పెంచుతున్నాయంటే దానికి తోడు సినిమాకు పని చేస్తున్న కాస్ట్ అండ్ క్రూ కూడా పెద్దిపై అంచనాలను పెంచేస్తున్నాయి. పెద్దిలో జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తుండగా శివరాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 27న రిలీజ్ కానున్న సంగతి తెలిసిందే.

# ఫ్లాప్ వచ్చినా రెమ్యునరేషన్ డబుల్.. లోకేష్ కనకరాజ్ మ్యాజిక్ ఏంటి?



సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా నటిస్తున్న తాజా భారీ చిత్రం కూలీ పై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈ సినిమా రూపొందుతోంది. యాక్షన్, మాస్ ఎలిమెంట్స్‌తో పాటు ప్యాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో రజనీ సరసన శృతి హాసన్, రెబ మోనిక కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అనిరుధ్ సంగీతం అందిస్తుండగా, ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ట్రైలర్‌ను మాత్రం ఆగస్టు 2న విడుదల చేయనున్నట్లు ఇప్పటికే దర్శకుడు ప్రకటించారు.ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన లోకేశ్ కనకరాజ్... తన రెమ్యునరేషన్, బడ్జెట్ పరిధిలో వివరణ ఇచ్చారు. ఈ సినిమా మొత్తం బడ్జెట్ రూ. 350 కోట్ల నుంచి 400 కోట్ల మధ్యగా ఉండనుందని సమాచారం. ఇందులో రజనీకాంత్‌కు రూ. 150 కోట్లు, లోకేశ్ కనకరాజ్‌కు రూ. 50 కోట్లు రెమ్యూనరేషన్‌గా ఉన్నట్లు లీకులు వచ్చాయి. ఈ విషయాన్ని ప్రశ్నించగా లోకేశ్ ఏమాత్రం డౌట్ లేకుండా, అదే తన జీతమని నేరుగా వెల్లడించారు."లియో తర్వాత నా రెమ్యూనరేషన్ రెండింతలు పెరిగింది. ఇప్పుడిప్పుడే నేను రూ. 50 కోట్లు తీసుకుంటున్నాను. లియో సినిమా బాక్సాఫీస్ వద్ద రూ. 600 కోట్లు కలెక్ట్ చేయడంతో దాని ప్రభావంగా ఇది జరిగింది. మునుపటి సినిమాల కంటే ఇప్పుడు డబుల్ వేతనం వస్తోంది. ఇది డిమాండ్ సప్లై వ్యవహారం. హార్డ్ వర్క్ వల్లే ఇది సాధ్యం. టాక్స్ కడుతున్నాను, కుటుంబాన్ని ఆదుకుంటున్నాను" అంటూ స్పష్టంగా చెప్పేశాడు.ఇది వింటే అభిమానులకు ఆశ్చర్యంగా ఉంటుంది. ఎందుకంటే, తాను చెప్పిన లియో సినిమా ఫలితం బయ్యర్లకు నష్టాలే మిగిలాయి. భారీ ఓపెనింగ్స్ వచ్చినా, కలెక్షన్లు స్టడీగా కొనసాగకపోవడంతో లియోని బిజినెస్ పరంగా ఫ్లాప్‌గా పరిగణిస్తున్నారు. నిర్మాతలు సేఫ్ అయినా... చాలా ఏరియాల్లో డిస్ట్రిబ్యూటర్లు నష్టపోయారు. అలాంటి పరిస్థితుల్లో కూడా ఓ డైరెక్టర్ రెమ్యూనరేషన్ డబుల్ చేసుకోవడం ఇండస్ట్రీలో చర్చనీయాంశమవుతోంది.ఒక్కోసారి ఓ డైరెక్టర్‌కి ఫ్లాప్‌లు వచ్చినా కూడా మార్కెట్‌లో క్రేజ్ పెరిగేలా చేస్తారు. కానీ లోకేశ్ కనకరాజ్ మాత్రం ఫ్లాప్ లెక్కలే లేకుండా, తనకున్న మార్కెట్‌ను తనే కంట్రోల్ చేస్తూ, రెమ్యూనరేషన్‌ను డబుల్ చేసుకోవడం ఖచ్చితంగా ఇండస్ట్రీలో యూనిక్ స్టెప్. ఒక విధంగా కూలి సినిమాకు స్టార్ కాంబినేషన్ కూడా బాగా డిమాండ్ పెంచింది. రజినీకాంత్, నాగార్జున, ఆమిర్ ఖాన్, ఉపేంద్ర ఉండడంతో పర్ఫెక్ట్ పాన్ ఇండియా మార్కెట్ ఏర్పడింది. ఇక ఈ సినిమా ఓపెనింగ్స్ తోనే రికార్డ్ క్రియేట్ చేసే ఛాన్స్ ఉంది. మరి సినిమా ఏ రేంజ్ లో క్లిక్కువుతుందో చూడాలి.

%Editor, Printed, Published and Owned by RACHAKONDACHANDRASEKHAR RAO%, »»%HNO-14-15/3, INDIRA GANDHI NAGAR, VELDURTHI, VELDURTHI MANDAL, KURNOOL DIST, ANDHRAPRADESH..RNI APTEL/2023/88231 Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP . E-mail: yuvatharamtelugudaily@gmail.com, Cell: +9199899 24749.